


# మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

RNI Number
TELTEL/2023/85680

సంపుటి : 3 | సంచిక : 349 | ఆగస్టు 20 గురువారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-







## మహబూబాబాద్‌లో
# విద్యార్థుల ఆందోళన
## సీఐ తీరుపై దుమారం

- విద్యార్థుల గొంతు పట్టుకున్న సీఐ.. వీడియో వైరల్
- పోలీసు అధికారి తీరుపై విద్యార్థి సంఘాల ఆగ్రహం
- సీఐపై చర్యలు తీసుకోవాలని డిమాండ్



**మన దునియా,మహబూబాబాద్ జిల్లా:ఆగస్టు 19**

మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద పాలిటెక్నిక్ విద్యార్థులు చేపట్టిన ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. విద్యార్థులను అదుపు చేసే క్రమంలో సీఐ రఘుపతి రెడ్డి ఇద్దరు విద్యార్థుల గొంతు పట్టుకున్నట్లు కనిపిస్తున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.వైరల్ అవుతున్న దృశ్యాల్లో సీఐ విద్యార్థుల గొంతు పట్టుకున్నట్లు కనిపించడంతో ఈ ఘటనపై తీవ్ర చర్చ జరుగుతోంది. ఘటన అనంతరం విద్యార్థులు కొంతసేపు ఇబ్బందికి గురైనట్లు ఆందోళనలో పాల్గొన్నవారు చెబుతున్నారు.

**సమన్వయంతో వ్యవహరించాల్సింది పోయి..**

ఆందోళన చేస్తున్న విద్యార్థులను పోలీసులు సమన్వయంతో, సంయమనంతో అదుపు చేయాల్సి ఉండగా.. ఓ పోలీసు అధికారి విద్యార్థుల పట్ల ఈ విధంగా వ్యవహరించడం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. సమస్యను పరిష్కరించే దిశగా చర్చలు జరపాల్సిన అధికారులు విద్యార్థులపై దురుసుగా వ్యవహరించడాన్ని ఎలా సమర్థిస్తారని విద్యార్థి సంఘాలు నిలదీస్తున్నాయి.

**హక్కుల కోసం ఆందోళన చేస్తే తప్పేంటి?**

విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం, హక్కుల కోసం ఆందోళన చేయడం ప్రజాస్వామ్యంలో భాగమేనని విద్యార్థి సంఘాల ప్రతినిధులు పేర్కొంటున్నారు. ఆందోళనను నియంత్రించే పేరుతో విద్యార్థుల పట్ల దురుసుగా వ్యవహరించడం సరికాదని వారు అంటున్నారు.

**ఉన్నతాధికారులు స్పందించాలి**

సీఐ రఘుపతి రెడ్డి విద్యార్థుల గొంతు పట్టుకున్నట్లు కనిపిస్తున్న వీడియోపై పోలీసు ఉన్నతాధికారులు స్పందించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాయి.సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు? విద్యార్థుల ఆరోపణలపై విచారణ జరుగుతుందా? అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

## మీరు వస్తానంటే మేము వద్దంటామా?

- ఫిరాయింపు ఎమ్మెల్యేలకు బిఆర్ఎస్ ఓపెన్ ఆఫర్!
- పొగడ్తలు.. విమర్శలు.. వ్యూహాత్మక అడుగులు?
- చర్చల్లో ప్రముఖుల పేర్లు

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు19**

తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు ఒకటే ముచ్చట నడుస్తోంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్‌లోకి దూకిన ఎమ్మెల్యేలు మళ్లీ వెనక్కి వస్తారా? బీఆర్ఎస్ నిజంగానే వారికి గులాబీ కండువా కప్పడానికి 'ఆపరేషన్ ఆకర్ష్' మొదలుపెట్టిందా?అనే చర్చలు విపరీతంగా సాగుతున్నాయి. అసలు తెరవెనుక ఏం జరుగుతోందనేది ఇప్పుడు




## కేంద్రానివి కుట్రపూరిత రాజకీయాలు

విషప్రచారాలను తిప్పికొట్టాలి... మంత్రి పొంగులేటి

**మన దునియా,హైదరాబాద్: ఆగస్టు19**

కేంద్రంలోని భాజపా ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థలను దుర్వినియోగం చేస్తూ, ఓట్ల తొలగింపు పేరిట కాంగ్రెస్ పార్టీని దెబ్బతీసేందుకు కుట్రపూరిత రాజకీయాలకు ఒడిగడుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ధ్వజమెత్తారు.ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో పీఏసీ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో స్థానిక రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం, భవిష్యత్



(మిగతా 2వ పేజీలో..)

## తిరగబడితే ఏమవుతుందో ఒక్కసారి ఆలోచించుకోండి..

రేవంత్ రెడ్డి, పొంగులేటికి హరీశ్ రావు హెచ్చరిక

**మన దునియా,హైదరాబాద్: ఆగస్టు19**

తమ హక్కుల కోసం 6 వేల మంది లైసెన్స్ సర్వేయర్లు ధర్నా చేస్తే వాళ్లను పశువుల్లా ఈడ్చుకెళ్లి పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడం దారుణం అని మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు.బీటెక్, ఎంటెక్, సివిల్ ఇంజనీరింగ్ లాంటి

(మిగతా 2వ పేజీలో..)



## కూతురి సంచలన వ్యాఖ్యలు.. కొండా సురేఖకు కాంగ్రెస్ నోటీసులు

- మంత్రి కొండా సురేఖకు కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ నోటీసు.
- సురేఖ కుమార్తె సుస్మిత వ్యాఖ్యలపై వివరణ కోరిన కమిటీ
- మూడు రోజుల్లోగా లిఖితపూర్వక వివరణ ఇవ్వాలని ఆదేశం
- మాజీ మంత్రి చిన్నారెడ్డికి కూడా షోకాజ్ నోటీసు
- వనపర్తి ఎమ్మెల్యేపై వ్యాఖ్యలపై చిన్నారెడ్డి షోకాజ్

తెలంగాణ కాంగ్రెస్‌లో అంతర్గత విభేదాలు మరోసారి తెరపైకి వచ్చాయి. పార్టీ క్రమశిక్షణ

(మిగతా 2వ పేజీలో..)





మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## కేంద్రానివి కుట్రపూరిత రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కో ఇన్ చార్జి సచిన్ సావంత్ హాజరయ్యారు. స్థానిక పార్లమెంట్ సభ్యులు రఘురామ్ రెడ్డి, ఖమ్మం జిల్లా డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

**ఓటర్ల తొలగింపుపై సమరశంఖం...**

ఎస్ఐఆర్ అనే ప్రక్రియను అడ్డం పెట్టుకుని రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీతో కలిసి భాజపా కుట్రలు చేస్తోందని మంత్రి పొంగులేటి ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచే దళిత, గిరిజన, మైనారిటీ వర్గాల ఓట్లే లక్ష్యంగా సుమారు 67 నుంచి 68 లక్షల ఓట్లను తొలగించేందుకు శ్రీకారం చుట్టడమే కాకుండా, మరో 70 లక్షల ఓట్లను గాలిలో పెట్టి ఓటర్లను గందరగోళానికి గురిచేస్తున్నారని విమర్శించారు. ఈ కుట్రలను తిప్పికొట్టేందుకు రాబోయే 4–5 రోజుల్లో బూత్ స్థాయి కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు.

**విషప్రచారాలను తిప్పికొట్టాలి...**

రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమాన్ని పక్కనబెట్టి, ప్రతిపక్షాలు నెలకు రూ.4 నుంచి 5 కోట్లు ఖర్చు చేస్తూ సోషల్ మీడియా వేదికగా ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నాయని, వాటిని శ్రేణులంతా సమర్థవంతంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ నుంచి అత్యధిక స్థానాలను గెలుచుకుని, రాహుల్ గాంధీని దేశ ప్రధానిని చేయడమే కాంగ్రెస్ శ్రేణుల ప్రధాన లక్ష్యమని పొంగులేటి స్పష్టం చేశారు.

## మీరు వస్తానంటే మేము వద్దంటామా?

(మొదటి పేజీ తరువాయి)

హాట్ టాపిక్‌గా మారింది.

పొగడ్తలు.. విమర్శలు.. వ్యూహాత్మక అడుగులు?

కాంగ్రెస్ పార్టీలో చేరిన కొందరు ఎమ్మెల్యేలు ఇటీవల చేసిన వ్యాఖ్యలు ఈ ప్రచారానికి మరింత ఆజ్యం పోశాయి. ఒకప్పుడు బీఆర్ఎస్‌ను, కేసీఆర్‌ను తీవ్రంగా విమర్శించిన నేతలే.. ఇప్పుడు ఉన్నట్టుండి కేసీఆర్ పాలనను, వారి నిర్ణయాలను పొగడటం వెనుక పెద్ద రాజకీయ వ్యూహమే ఉందనే ప్రచారం సాగుతోంది. 'పార్టీ మారినా.. మనస్సులో బీఆర్ఎస్ ఆలోచనలే ఉన్నాయా?' అనే అనుమానాలు రాజకీయ వర్గాల్లో వ్యక్తం అవుతున్నాయి.

చర్చల్లో ప్రముఖుల పేర్లు

ఈ తిరుగు ప్రయాణం ప్రచారంలో దానం నాగేందర్, తెల్లం వెంకట్రావ్, డాక్టర్ సంజయ్ కుమార్, బండ్ల కృష్ణమోహన్ రెడ్డిలతో పాటు సీనియర్ నేత పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరితో పాటు మరికొందరు నేతలు కూడా బీఆర్ఎస్ అధినాయకత్వంతో టచ్‌లో ఉన్నారనే ఊహాగానాలు షికారు చేస్తున్నాయి. ముఖ్యంగా సీనియర్ నేత అయిన పోచారం శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలోనే ఈ మార్పులు చోటుచేసుకుంటాయా అనే కోణంలో విశ్లేషణలు జరుగుతున్నాయి.

కాంగ్రెస్ సైలెంట్.. కేవలం ప్రచారమేనా?

పోచారం వ్యాఖ్యలు, ఈ మార్పుల ప్రచారాలపై కాంగ్రెస్ అగ్రనేతలు, మంత్రులు పెద్దగా స్పందించకపోవడం గమనార్హం. కేవలం కొంతమంది నేతలు మాత్రమే దీనిపై వ్యాఖ్యానించారు. రాబోయే ఎన్నికల్లో గెలుపు గుర్రాలను తమవైపు తిప్పుకోవడానికి బీఆర్ఎస్ వేసిన కౌంటర్ వ్యూహమా ఇది? లేక కేవలం ఊహాగానాలకే పరిమితమయ్యే రాజకీయ ప్రచారమా? అనేది త్వరలోనే తేలనుంది. ఒకవేళ ఇది నిజమైతే మాత్రం తెలంగాణ రాజకీయం మరో పెద్ద మలుపు తిరగడం ఖాయం.




## తిరగబడితే ఏమవుతుందో ఒక్కసారి ఆలోచించుకోండి..

(మొదటి పేజీ తరువాయి)

ఉన్నత చదువులు చదివిన యువశక్తిని ఉద్దేశించి ఐఏఎస్ అధికారి లోకేశ్ కుమార్ అత్యంత బాధ్యతారాహిత్యంగా మాట్లాడటం దుర్మార్గం అని, తమ సమస్యలు చెప్పుకోవడానికి వెళ్లిన సర్వేయర్లను ఉద్దేశించి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతిలో ఏది ఉంటే దానితో కొట్టేవారు అని లోకేశ్ మాట్లాడటం ఈ ప్రభుత్వ అహంకారానికి, అణచివేతకు నిదర్శనం అన్నారు. తెలంగాణ భవన్‌లో లైసెన్స్ సర్వేయర్లతో సమావేశమైన మాజీ మంత్రి హరీశ్ రావు ఈ సందర్భంగా మాట్లాడారు.

**తిరగబడితే ఏమవుతుందో ఆలోచించుకోండి:**

విద్యార్థులు, యువకులు తిరగబడితే మొన్న ఢిల్లీలో ఏమైందో దేశం మొత్తం చూసిందని వాళ్ల దెబ్బకు కేంద్రమంత్రే రాజీనామా చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. పిల్లలే కదా అని చిన్నచూపు చూస్తే వాళ్లు చిచ్చరపిడుగులై వ్యవస్థలనే కదిలించారు. ఇప్పుడు ఈ 6,000 మంది లైసెన్స్ సర్వేయర్లు, వారి వెనకున్న 6,000 కుటుంబాలు ఒక శక్తిగా మారి తిరగబడితే ఏమవుతుందో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి ఆలోచించుకోవాలన్నారు. యువత తిరగబడే పరిస్థితి రాకముందే, వెంటనే సర్వేయర్లను పిలిచి మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు. అరెస్టు చేసి కనీసం అన్నం కూడా పెట్టకుండా హింసించడం దారుణం అని మీరు హరీశ్ రావు దగ్గరికి, బీఆర్ఎస్ నాయకుల దగ్గరికి ఎందుకు వెళ్తున్నారు? అని సర్వేయర్లను ప్రభుత్వం బెదిరించడం సిగ్గుచేటని దుయ్యబట్టారు.

**ఈగోలు ముఖ్యమా? ప్రజా సమస్యలు ముఖ్యమా?:**

ప్రభుత్వం సమస్యలను పట్టించుకోనప్పుడే ప్రజలు ప్రతిపక్షం దగ్గరికి వస్తారు, అదే ప్రజాస్వామ్య స్ఫూర్తి. కష్టాల్లో ఉన్న ప్రజల పక్షాన నిలబడి, ప్రభుత్వ మెడలు వంచడానికే ప్రతిపక్షంగా మేమున్నాం.సీఎంఓ అధికారుల తీరు చూస్తే ఆశ్చర్యం కలుగుతోంది. చిన్నారెడ్డి లౌడ్ స్పీకర్ పెట్టి సీఎంవో స్పెషల్ సెక్రటరీ శేషాద్రితో మాట్లాడితే.. ముఖ్యమంత్రి ఈగో హర్ట్ అయింది, మీరు వాళ్లతో మాట్లాడొద్దు, వెళ్లగొట్టండి అని చెప్పడం అహంకారం కాదా? ముఖ్యమంత్రి కార్యాలయం స్పందించాల్సిన తీరు ఇదేనా? మీకు ఈగోలు ముఖ్యమా? ప్రజా సమస్యలు ముఖ్యమా? అని నిలదీశారు. రేవంత్ రెడ్డి ఏమైనా ఆకాశం నుంచి ఊడిపడ్డాడా? ముఖ్యమంత్రి పదవి ప్రజలు పెట్టిన భిక్ష.. అధికారులకు జీతాలు ఇచ్చేది ప్రజలు కట్టే పన్నుల నుంచే అన్న విషయం మర్చిపోవద్దన్నారు.

**కలెక్టర్లే లంచాలు తీసుకోమని చెబుతున్నారు:**

అప్పులపాలై, కుటుంబం గడవక ఇద్దరు లైసెన్స్ సర్వేయర్లు ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరం అని మీకు కనీస జీతం లేదు, టీఏ/డీఏలు లేవు, హెల్త్ ఇన్సూరెన్స్ లేదు. మీ సొంత డబ్బులు పెట్టుకుని సర్వే చేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. వంద రూపాయల పెట్రోల్ కొట్టి, 50 రూపాయలు పెట్టి అన్నం తిని.. ఎకరానికి కేవలం 60 రూపాయల చొప్పున సర్వే చేస్తే బతికేదెట్లా? ఇదే విషయం కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్తే.. మీరు లంచాలు తీసుకోండి, వసూలు చేసుకోండి అని చెప్పడం ఈ ప్రభుత్వ దివాళాకోరుతనానికి నిదర్శనం అన్నారు. 70 వేల ఉద్యోగాలు ఇచ్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పచ్చి అబద్ధాలు ఆడుతూ డబ్బా కొట్టుకుంటున్నాడు. కేసీఆర్ నోటిఫికేషన్ ఇచ్చి, పరీక్షలు పెట్టి, రిజల్ట్స్ ఇస్తే.. వీళ్లు కేవలం నియామక పత్రాలు ఇచ్చి మేమే ఉద్యోగాలు ఇచ్చామని చెప్పుకుంటున్నారని విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా మేం నిలదీస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది కేవలం 16,500 ఉద్యోగాలు మాత్రమే అని ప్రభుత్వమే స్వయంగా ఒప్పుకుంది. రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ వచ్చి ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు.. ఇప్పుడేమో ఈ 6 వేల మందికి ఇచ్చిన లైసెన్స్ లను కూడా ఉద్యోగాల ఖాతాలో వేసుకుని మోసం చేస్తున్నారని మండిపడ్డారు. లైసెన్స్ సర్వేయర్లు ఎవరూ ఆందోళన చెందవద్దని అధైర్యపడి ప్రాణాలు తీసుకోవద్దని మీకు బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని భరోసార ఇచ్చారు.

## కూతురి సంచలన వ్యాఖ్యలు.. కొండా సురేఖకు కాంగ్రెస్ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

ఉల్లంఘనకు సంబంధించి మంత్రి కొండా సురేఖ, మాజీ మంత్రి జి. చిన్నారెడ్డికి కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. మూడు రోజుల్లోగా లిఖితపూర్వకంగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది.

**సురేఖ కుమార్తె వ్యాఖ్యలపై..**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని లక్ష్యంగా చేసుకుని మంత్రి కొండా సురేఖ కుమార్తె కొండా సుష్మిత చేసిన బహిరంగ వ్యాఖ్యలను పార్టీ నాయకత్వం తీవ్రంగా పరిగణించింది. ఈ వ్యాఖ్యలపై మంత్రి సురేఖ నుంచి వివరణ కోరింది.పార్టీ క్రమశిక్షణకు విరుద్ధంగా ప్రభుత్వ పెద్దలపై బహిరంగంగా వ్యాఖ్యలు చేయడంపై కాంగ్రెస్ నాయకత్వం అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ వ్యవహారంపై మూడు రోజుల్లోగా సమగ్ర వివరణ ఇవ్వాలని సురేఖను ఆదేశించింది.ఇటీవల జరిగిన ఓ సభలో రేవూరి ప్రకాశ్ రెడ్డిని మరోసారి గెలిపించాలని సీఎం రేవంత్ పిలుపునిచ్చారు. దీన్ని తీవ్రంగా పరిగణించిన సుష్మిత.. అధిష్ఠానాన్ని సంప్రదించుకుండా మీరెలా అభ్యర్థిని ప్రకటిస్తారని సీఎం రేవంత్‌ను ప్రశ్నించారు. టికెట్ ఇచ్చినా.. ఇవ్వకపోయినా పరకాల నుంచి తాను పోటీ చేసి గెలిచి తీరతానని తేల్చి చెప్పారు.

**చిన్నారెడ్డికి కూడా నోటీసు**

మరోవైపు వనపర్తి జిల్లా కాంగ్రెస్‌లోనూ వివాదం తెరపైకి వచ్చింది. స్థానిక ఎమ్మెల్యేపై బహిరంగంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యవహారంలో మాజీ మంత్రి జి. చిన్నారెడ్డికి క్రమశిక్షణ కమిటీ నోటీసులు ఇచ్చింది. తన వ్యాఖ్యలపై మూడు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని స్పష్టం చేసింది. డబ్బులు తీసుకొని ఎమ్మెల్యే సీట్లు కేటాయించారని ఇటీవల చిన్నారెడ్డి ఆరోపించారు. అందుకే తనకు గత అసెంబ్లీ ఎన్నికల్లో సీటు రాలేదని పేర్కొన్నారు. ఫలితంగా వనపర్తి నియోజకవర్గాన్ని నాశనం చేశారని తెలిపారు. తాను కాంగ్రెస్‌లోనే కొనసాగుతానని.. అవినీతికి పాల్పడేవారిని బయటకు గెంటేస్తామంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సొంత పార్టీ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ నేతలపై పార్టీ లైన్ దాటి బహిరంగంగా విమర్శలు చేస్తే సహించబోమని క్రమశిక్షణ కమిటీ హెచ్చరించినట్లు సమాచారం. ఇద్దరు సీనియర్ నేతలకు ఒకేసారి నోటీసులు జారీ కావడంతో తెలంగాణ కాంగ్రెస్‌లో రాజకీయ చర్చ మొదలైంది. పార్టీ టికెట్ల అంశం చుట్టూ కొనసాగుతున్న అసంతృప్తి ఈ పరిణామాలతో మరోసారి బయటపడినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

## కేంద్ర ప్రభుత్వంపై ఖర్గే తీవ్ర విమర్శలు.. విద్యార్థులు, యువత సమస్యలపై సీడబ్ల్యూసీలో కీలక చర్చ

- **దేశంలో ఉన్నత విద్య సామాన్యులకు భారంగా మారుతోందన్న ఖర్గే**
- **ప్రముఖ విద్యాసంస్థలన్నీ ఆర్ఎస్ఎస్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్తున్నాయని ఆరోపణ**
- **కేంద్రం నిర్లక్ష్య వైఖరి వల్ల యువత రోడ్లపై నిరసనలు తెలపాల్సిన దుస్థితి ఏర్పడిందని విమర్శ**

ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దేశంలో ఉన్నత విద్య సామాన్యులకు భారంగా మారుతోందని, ప్రముఖ విద్యాసంస్థలన్నీ క్రమంగా ఆర్ఎస్ఎస్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్తున్నాయని ఆయన ఆరోపించారు. చదువు పూర్తయిన తర్వాత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు పేపర్ లీకేజీలు, రిక్రూట్‌మెంట్ పరీక్షల కుంభకోణాలే స్వాగతం పలుకుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ, నిర్లక్ష్య వైఖరి వల్ల యువత రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలపాల్సిన దుస్థితి ఏర్పడిందని దుయ్యబట్టారు. పార్లమెంట్ సమావేశాల్లో ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా యువత లేవనెత్తిన అసలైన సమస్యలకు సమాధానం చెప్పకుండా తప్పించుకున్నారని ఖర్గే విమర్శించారు. యువత భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ 'విద్య నుంచి ఉపాధి వరకు రోడ్‌మ్యాప్'ను రూపొందించాల్సి ఉందన్నారు. అలాగే అయోధ్య రామాలయం విరాళాల చోరీ వివాదంపై స్పందిస్తూ, నిధుల గోల్‌మాల్‌పై నిష్పాక్షిక విచారణ జరిపించి బాధ్యులను జవాబుదారీ చేయాలని డిమాండ్ చేశారు.



# కాకినాడ ఏఈ కేసులో బిగ్ ట్విస్ట్.. 45 రోజుల క్రితమే భర్తకు విషం ఇచ్చి చంపాడంటూ సౌజన్య లేఖ..!!




**మన దునియా,కాకినాడ:ఆగస్టు 19**

సాధిక్ ఖాన్ వేధింపులు తాళలేక నూకరాజు కుటుంబం గోదావరిలోకి దూకిన ఘటనలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. 45 రోజుల క్రితం మృతి చెందిన నూకరాజు అల్లుడు జగదీశ్వరరెడ్డికి విషప్రయోగం జరిగిందంటూ భార్య సౌజన్య రాసిన లేఖ తాజాగా బయటపడింది. నూకరాజు మరణ వాంగ్మూలం, పదేళ్ల కార్తికేయరెడ్డి ఇచ్చిన సమాచారం, సౌజన్య లేఖతో సాధిక్ ఖాన్‌పై ఆరోపణలు మరింత తీవ్రంగా మారాయి..కాకినాడ రైఫిల్ షూటింగ్ శిక్షకుడు సాధిక్ ఖాన్ వేధింపులు తాళలేక పంచాయతీరాజ్ ఏఈ నూకరాజు కుటుంబం గోదావరిలోకి దూకిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ కేసు దర్యాప్తులో మరో సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. సుమారు 45 రోజుల క్రితం నూకరాజు అల్లుడు జగదీశ్వరరెడ్డి అనారోగ్యంతో మృతి చెందాడని అందరూ భావించినప్పటికీ దీని వెనుక అసలు కారణం బట్టబయలైంది. నూకరాజు అల్లుడు జగదీశ్వరరెడ్డిపై విష ప్రయోగం జరిగిందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.తన భర్త జగదీశ్వరరెడ్డికి నిందితుడు సాధిక్ విషం ఇచ్చి హత్య చేశాడని ఆరోపిస్తూ ఆయన భార్య సౌజన్య రాసిన లేఖ పోలీసులకు లభించింది. దీంతో జగదీశ్వరరెడ్డి మృతికి అసలు కారణమేంటన్న కోణంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ కేసులో నూకరాజు రాసినట్లు చెబుతున్న మరణ వాంగ్మూలం, ప్రాణాలతో బయటపడిన పదేళ్ల కార్తికేయరెడ్డి ఇచ్చిన సమాచారం, సౌజన్య లేఖ కీలక ఆధారాలుగా మారాయి. సౌజన్య లేఖతో పాటు ఇతర వివరాలు వెలుగులోకి రావడంతో రాజమహేంద్రవరం రెండో పట్టణ పోలీసులు కాకినాడ అధికారులకు సమాచారం అందించారు. అనంతరం పోలీసులు సాధిక్ నివాసానికి వెళ్లగా అప్పటికే అతను అక్కడి నుంచి పరారైనట్లు గుర్తించారు. దీంతో నిందితుడి కోసం ప్రత్యేక పోలీసు బృందాలను రంగంలోకి దించి గాలింపు చర్యలు చేపట్టారు.

**ప్రశాంతమైన కుటుంబంలో సాధిక్ ఖాన్ కల్లోలం..**

ఏఈ నూకరాజు అందరితో సౌమ్యంగా ఉండే వ్యక్తిగా స్థానికులు చెబుతున్నారు. భార్య మీనా, కుమారుడు, కుమార్తె సౌజన్య, అల్లుడు, మనుమడు కార్తికేయరెడ్డితో ఆయన కుటుంబ జీవితం ప్రశాంతంగా సాగేది. అయితే వీరి జీవితాల్లో సాధిక్ కల్లోలం సృష్టించడంతో వరుస విషాదాలు ఆ కుటుంబాన్ని కకావికలం చేశాయి. గతంలో నూకరాజు కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ ఏడాది జులై 2న అల్లుడు జగదీశ్వరరెడ్డి మృతి కూడా చెందారు. సాధిక్ వేధింపుల కారణంగా ఇప్పుడు నూకరాజు కుటుంబం మొత్తం గోదావరిలోకి దూకింది. ఈ ఘటనలో పదేళ్ల కార్తికేయరెడ్డి ప్రాణాలతో బయటపడగా.. నూకరాజు, ఆయన భార్య మీనా, కుమార్తె సౌజన్య ఆచూకీ కోసం గాలింపు కొనసాగుతోంది. నూకరాజు మృతదేహం మంగళవారం లభ్యమవగా.. భార్య మీనా, కుమార్తె సౌజన్య మృతదేహాల కోసం మంగళవారం విస్తృతంగా గాలించినప్పటికీ వారి ఆచూకీ లభించలేదు. ఎస్డీఆర్ఎఫ్ బృందాలు, మత్స్యకారులు, అగ్నిమాపక సిబ్బంది నదిలో గాలింపు చేపడుతున్నారు. మరోవైపు పోలీసులు డ్రోన్ల సాయంతోనూ నదీ పరివాహక ప్రాంతాన్ని పరిశీలిస్తున్నారు.

# మహిళలు, బాలికలకు సురక్షిత వాతావరణం కల్పించడం అందరి బాధ్యత.

- **జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు.**

**మన దునియా,ములుగు జిల్లా: ఆగస్టు19**



మహిళలు, బాలికలకు సురక్షిత వాతావరణం కల్పించడం అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు.బుదవారం జిల్లా సమీకృత కార్యాలయశీలో జిల్లా నిర్భయ ఫండ్ కమిటి సమావేశం జిల్లా కలెక్టర్ అద్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్భయ ఫండ్ ద్వారా పైలట్ ప్రాజెక్ట్ గా “మహిళలు, బాలికల కోసం సమ్మిళిత నగరాలు” – ములుగు జిల్లాలో మహిళలు మరియు బాలికలు సురక్షితంగా, మరింత అనుకూలంగా జీవించడానికి, పని చేయడానికి, చదువుకోవడానికి, ప్రయాణించడానికి, రోజువారి కార్యక్రమాలు స్వేచ్ఛగా పాల్గొనడానికి వీలు కల్పించే మహిళా–స్నేహపూర్వక పట్టణ ప్రదేశాలను సృష్టించడం ఈ ప్రాజెక్ట్ లక్ష్యం అని అన్నారు.మహిళలు, బాలికలు భద్రత, రవాణా, ప్రజా ప్రదేశాలు, పారిశుద్ధ్యం, ఆరోగ్యం, విద్య, ఉపాధి, నిర్ణయాధికారం వంటి అంశాలకు సంబంధించి తరచుగా ఎదుర్కొనే సవాళ్లను ఈ ప్రాజెక్ట్ గుర్తిస్తుందని తెలిపారు.ములుగు జిల్లాలో మహిళలు బాలికలకు సురక్షితమైనటువంటి నగరాలుగా తీర్చిదిద్దడం కొరకు సమన్వత సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని, మహిళల రక్షణకు ప్రాధాన్యత నిచ్చినటువంటి అంశాలను దాంట్లో రూపొందించాలని తెలపడం జరిగింది.ఈ పైలట్ చొరవ ద్వారా, స్థానిక సంఘాలు, ప్రభుత్వ సంస్థలు, పౌర సంఘాలు మరియు ఇతర వాటాదారులు కలిసి పని చేసి, మహిళలు మరియు బాలికలు ఎదుర్కొంటున్న అడ్డంకులను గుర్తించి, ఆచరణాత్మకంగా, స్థానికంగా సంబంధిత పరిష్కారాలను అభివృద్ధి చేస్తారని అన్నారు. ఈ ప్రాజెక్ట్ ప్రధానంగా ప్రజా మౌలిక సదుపాయాలు, భద్రతా యంత్రాంగాలు, అందుబాటు, అవగాహన, పట్టణ ప్రణాళిక మరియు పాలనలో మహిళల భాగస్వామ్యాన్ని మెరుగుపరచడం మొదలైన అంశాలు మహిళల నైపుణ్యాన్ని పెంచుతాయని అన్నారు.ఈ సందర్భంగా కమిటీ జిల్లాలోని మహిళలు బాలికల సురక్షిత అవసరాలను గుర్తించి వాటిపైన ప్రాణాలికలు ప్రతిపాదనలను తయారు చేయడం జరిగింది. ఇట్టి ప్రణాళికలు ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని ప్రభుత్వ అనుమతితో తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిటి సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమలో జిల్లా సంక్షేమ అధికారి– ఈపీ. ప్రేమలత, కిషోర్ కుమార్ డిఎస్పి, తాకూర్ ఈశ్వర్ సింగ్– జిల్లా రవాణా అధికారి, సంపత్– మున్సిపల్ కమిషనర్ ములుగు, సూర్య కిరణ్– టూరిజం అసిస్టెంట్ మేనేజర్, రమాదేవి– డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్, లావణ్య– సెంటర్ అడ్మిన్ సఖి కేంద్రం, జె ఓంకార్– జిల్లా బాలల పరిరక్షణ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి పోలీసు ఉద్యోగాలకు దరఖాస్తులు

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 19**

తెలంగాణ రాష్ట్రంలో పోలీసు, అనుబంధ విభాగాల్లో ఖాళీగా ఉన్న మొత్తం 7,437 ఉద్యోగాల నియామక ప్రక్రియ ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణతో ప్రారంభ మైంది. తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీసు నియామక బోర్డు టీజీపీఆర్‌బీ, ఆధ్వ ర్యంలో నిర్వహించే ఈ ప్రక్రియ కోసం అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ్స్రజూతీఎ.అఅ లో నేటి ఉదయం 8 గంటల నుంచి సెప్టెంబర్ 9వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు సమర్పించవచ్చు. ఈ నియామకాల్లో పోలీసు, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఎస్పీఎఫ్ ఫైర్ సర్వీసెస్, జైళ్ల శాఖ విభాగా ల్లోని పోస్టులను భర్తీ చేయనున్నారు. ఇందులో సబ్ ఇన్‌స్పెక్టర్ (సివిల్, ఏఆర్, టీజీఎస్పీ), అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఫింగర్ ప్రింట్ బ్యూరో), భారీ సంఖ్యలో సివిల్, ఏఆర్ కానిస్టేబుల్ పోస్టులతో పాటు ఫైర్ ఫైటర్లు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్లు, జైళ్ల శాఖలో వార్డర్లు, డిప్యూటీ జైలర్ పోస్టులు ఉన్నాయి. ముఖ్యంగా 3,697 సివిల్ కానిస్టేబుల్ ఖాళీలు ఉన్నాయి.ప్రభుత్వం ఈసారి అభ్యర్థుల వయో పరిమితిని పెంచడం తో దరఖాస్తుదారుల సంఖ్య మునుపటి కంటే భారీగా పెరిగే అవకాశం కనిపిస్తోం ది. దరఖాస్తు ప్రక్రియ లో ఎలాంటి అక్రమా లకు తావులేకుండా పారదర్శకత కోసం అధికారులు ఈసారి ఆధార్ ఫేస్ అథెంటికేషన్‌ను తప్పనిసరి చేశారు. దీనికోసం అభ్యర్థులు తమ ఫోన్లలో ముందుగానే ఆధార్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. దరఖాస్తు విధానం పార్ట్–1, పార్ట్–2ల ద్వారా జరుగుతుం ది. అభ్యర్థులు తమ మొబైల్ నంబర్‌తో నమోదు చేసుకున్న తర్వాత అవసరమైన విద్యార్హత ధ్రువపత్రా లు, కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో, సంతకాన్ని నిర్దేశిత పరిమాణంలో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. చివరి తేదీ వరకు వేచి చూడకుండా అభ్యర్థులు తగిన సర్టిఫికెట్లతో వెంటనే దరఖాస్తు చేసుకో వాలని సూచించారు. సకాలంలో దరఖాస్తులు పూర్తి చేసి అభ్యర్థులు తమ అర్హతకు తగ్గ పోస్టు లకు పోటీపడవచ్చు.



# రూపారెడ్డి హత్య కేసులో వీడిన మిస్టరీ!

**మన దునియా,నల్లగొండ:ఆగస్ట్ 19**



తెలంగాణ రాష్ట్రంలో సంచారం సృష్టించిన నల్లగొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని జేబీ కాలనీలో నాగార్జున పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ కె. రూపారెడ్డి హత్య కేసు మిస్టరీ ఎట్టకేలకు వీడింది. హత్య కేసులో కొన్ని విస్తుపోయే విషయా లు వెలుగులోకి వచ్చాయి, ఈ నెల 11న తన ఇంట్లోనే ఆమె దారుణ హత్యకు గురైన విషయం పాఠకులకు తెలిసిందే. ఆమె నిర్వహిస్తున్న పాఠశాలలో 10వ తరగతి చదువు తున్న ఇద్దరు విద్యార్థులు రూపా రెడ్డిని హత్య చేసినట్లు పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు.డబ్బుల కోసమే ఈ ఘాతకాని కి ఒడిగట్టినట్లు పోలీసులు గుర్తించా రు. ప్రస్తుతం ఇద్దరినీ అదుపులోకి తీసు కొని విచారిస్తున్నారు.ఈనెల 11న కొండ మల్లేపల్లి మండలం లోని వేర్వేరు తండాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు మాస్కులు, హుడి ధరించి రూపా రెడ్డి ఇంటి వద్దకు వెళ్లారు ఒక విద్యార్థి ఇంట్లోకి వెళ్లి డబ్బులు ఇవ్వా లని బెదిరించగా ఆమె ప్రతిఘటించా రు. ఆ తోపులాటలో మాస్క్ ఊడిపోవడం తో విద్యార్థిని గుర్తించి ఆమె కేకలు వేసింది తనను గుర్తుపట్టడం తో వెంట తీసుకెళ్లిన కత్తితో రూపారెడ్డిని హత్య చేశాడు. అనంతరం ఇంట్లో ఉన్నరూ”2.20 లక్షలు తీసుకుని బయట ఉన్న మరో విద్యార్థికి 40 వేలు ఇచ్చారు. ఇద్దరు విద్యార్థులు చోరీలు చేస్తూ జల్సాలకు అలవాటు పడినట్లు పోలీసులు నిర్ధారించారు.

# ఫోటో జర్నలిస్టు సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తాం

**ఒక్క ఫోటో ఎన్నో జ్ఞాపకాలను గుర్తు చేస్తుంది**

**సమాజంలో ఫోటో గ్రాఫర్లకు కీలక పాత్ర**

**సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్**

**మన దునియాసిద్ధిపేట;ఆగస్టు19**



ఫోటో జర్నలిస్టు సమస్యలు పరిష్కరించేందుకు తనవంతుగా కృషి చేస్తా అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకుని సిద్ధిపేట జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న ఫొటో జర్నలిస్టులను సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణం అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ ఫోటోగ్రఫీ రంగానికి ఫోటో జర్నలిస్టులు అందిస్తున్న సేవలను గొప్పవి అని అన్నారు. సమాజంలో జరిగే ప్రతి ముఖ్యమైన సంఘటనను చిత్ర రూపంలో భద్రపరచడంలో ఫోటో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకం అని అన్నారు. ఒక ఫోటో వెయ్యి మాటలకు సమానం అని ఒక్క ఫోటో ఎన్నో జ్ఞాపకాలను గుర్తు చేస్తుంది అని అన్నారు. ప్రజా సమస్యలను ముందుకు తీసుకురావడంలో ఫొటో జర్నలిస్టులు కూడా కృషి చేస్తారు అని అన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఫోటోగ్రఫీ రంగంలో అనేక మార్పులు వచ్చినప్పటికీ, మంచి చిత్రాన్ని తీసేందుకు అవసరమైన సృజనాత్మకత ఎప్పటికీ ముఖ్యం అని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అందించేందుకు సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజక ఇన్చార్జ్ పూజల హరికృష్ణ దృష్టికి తీసుకెల్తా అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ చైర్మన్ రైస్ ఉద్దీన్. అసెంబ్లీ ప్రెసిడెంట్ వాహబ్ పట్టణ యువజన అధ్యక్షులు గయాజుద్దీన్ విజయ డానియల్ రవితేజ తదితరులు పాల్గొన్నారు

# ఎంబీబీఎస్ ప్రవేశాలకు మరో అవకాశం!

**మన దునియా,హైదరాబాద్: ఆగస్ట్19**

తెలంగాణ రాష్ట్రం లోని ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్, డెంటల్ కళాశాలల్లో 2026--27 విద్యా సంవత్సరానికి కన్వీనర్ కోటా సీట్ల భర్తీకి మరో అవకాశం లభించింది. ఇందులో భాగంగా ఎంబీబీఎస్, బీడీఎస్,కోర్సుల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాల యం కే ఎన్ ఆర్ యు హెచ్ ఎస్, తిరిగి ప్రారంభించింది. అభ్యర్థుల విజ్ఞప్తు లను పరిగణనలోకి తీసుకున్న విశ్వవి ద్యాలయం.. అర్హు లైన విద్యార్థులకు మరోసారి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. నీట్ యూజీ,2026లో నిర్ణీత కటాఫ్ స్కోర్ లేదా అంతకంటే ఎక్కువ మార్కులు సాధించిన అభ్యర్థు లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచించారు.ఎంబిబిఎస్, బీడీఎస్,కన్వీనర్ కోటా సీట్ల కోసం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, అవసరమైన ధ్రువపత్రాల అప్‌లోడ్ ప్రక్రియ ఆగస్టు 20 సాయంత్రం 6 గంటల వరకు కొనసాగనుం ది. అర్హత ఉన్న అభ్యర్థులు గడువు లోగా రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికా రులు సూచించారు. దరఖాస్తు సమయం లో అభ్యర్థులు అవ సరమైన సర్టిఫికెట్లను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. గడువు ముగిసిన తర్వాత రిజిస్ట్రేషన్ కు అవకాశం ఉండ దని అధికారులు స్పష్టం చేశారు. ఇప్పటికే అధికారులు నిర్వహించిన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో దరఖాస్తు పూర్తి చేసి, అప్లికేషన్ సమర్పించిన అభ్య ర్థులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని విశ్వవిద్యా లయం తెలిపింది.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## తిరుమల శ్రీవారి హుండీలో రికార్డు స్థాయిలో కానుకలు!

**మన దునియా,తిరుపతి:ఆగస్టు 19**



తిరుమల శ్రీవారి దర్శనానికి మార్చి నెల నుంచి ఇప్పటి వరకు భక్తుల రద్దీ ఏమాత్రం తగ్గడం లేదు.. ముఖ్యంగా వీకెండ్ వస్తే చాలు కొండకు భక్తులు పోటెత్తుతున్నారు. తిరుమలలో శుక్రవారం నుంచి సోమవారం వరకు రద్దీ కనిపిస్తోంది. ఐదారు నెలలుగా రోజువారీ 60వేల నుంచి లక్ష వరకు భక్తులు స్వామివారి ని దర్శనం చేసుకుంటున్నారు. తిరుమలలో రద్దీ పెరగడంతో శ్రీవారి హుండీకి కూడా భారీగా ఆదాయం సమకూరుతోంది. చాలాకాలం తర్వాత శ్రీవారి హుండీకి రికార్డు స్థాయిలో ఆదాయం వచ్చింది. సాధారణంగా బ్రహ్మో త్సవాలు, వైకుంఠ ద్వార దర్శనా సమ యంలోనే ఇంత భారీగా ఆదాయం వస్తుంది. ఈసారి మాత్రం సాధారణ రోజులోనే భారీగా ఆదాయం రావడం విశేషం. మంగళ వారం తిరుమల శ్రీవారిని 80,905 మంది భక్తులు దర్శించుకున్నారు.. 33,539 మంది భక్తులు నిన్న స్వామి వారికి తలనీలాలు సమర్పించారు. తిరుమల శ్రీవారి హుండీకి రూ.6.12 కోట్లు ఆదాయం వచ్చింది. మంగళ వారం రోజు 4.16 లక్షల లడ్డూలను భక్తులకు విక్రయించ గా.. అన్నప్రసాదాల ను 2.88 లక్షలమంది స్వీకరించారు. తిరు మలలో 3546మంది భక్తులు వైద్య చికిత్స పొందారు. తిరుమ లలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఉచిత దర్శనం కోసం అన్ని కంపార్ట్మెంట్లు నిండి, శిలాతోరణం వరకు భక్తులు క్యూలైన్‌లో ఉన్నారు. ఉదయం 8 గంటల తర్వాత వెళ్లే సర్వ దర్శనం భక్తులకు 20 నుంచి 24 గంటల సమయం పడుతుం దంటున్నారు. రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనానికి 3 నుంచి 5 గంటల సమయం పడుతోం ది. సర్వ దర్శనం టోకెన్ పొందిన భక్తులకు 5 నుంచి 7 గంటల సమయం పడుతోంది.

## పెద్దపల్లి జిల్లాలో నేడు మంత్రుల పర్యటన!

**మన దునియా,పెద్దపల్లి జిల్లా:ఆగస్టు 19**



పెద్దపల్లి జిల్లాలో పలు అభివృద్ధి పనుల శంకుస్థాప నకు ఐదుగురు మం త్రులు బుధవారం పర్యటించనున్నారు. సుల్తానాబాద్, మంథని,వద్ద బహి రంగ సభ నిర్వహణ ఏర్పాట్లను అధికారు లు పూర్తి చేశారు.రెండు నియోజక వర్గాల్లో సుమారు రూ. 387.32 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరగనున్నాయి. మంథని నియోజక వర్గంలో రూ.164.64 కోట్లు, పెద్దపల్లి నియోజక వర్గంలో రూ.222.68 కోట్లు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ పనులకు రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా ఇన్‌చార్జీ మంత్రి, రాష్ట్ర వ్యవ సాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పాల్గొంటుండడంతో అధికార యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేసింది. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనా లని కాంగ్రెస్ శ్రేణులు పిలుపునిచ్చారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**మన దునియా, ఆగస్ట్ 19,మంచిర్యాల జిల్లా**

మందమర్రి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు పసుల వెంకటస్వామి గ తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందమర్రి మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు హాజరయ్యారు.ముందుగా ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగేర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా సీనియర్ ఫోటోగ్రాఫర్ ఊళ్ళకుల నాగేశ్వరరావు తిలక్ ఫోటో స్టూడియో, బెల్లంపల్లి ను ఘనంగా సన్మానించి, ఆత్మీయ జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లకొండ కనకయ్య గౌడ్, మందమర్రి పట్టణ ప్రధాన కార్యదర్శి ఆడెపు అశోక్ కుమార్, కోశాధికారి బద్రి సతీష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వలస మనిరాజ్, ఉపాధ్యక్షులు నక్క పవన్, ఆర్. సుజిత్, తాళ్లపల్లి రమేష్, సహ కార్యదర్శి పసుల రవి, కార్యనిర్వహణ కార్యదర్శి జూపక సాది, కుటుంబ భరోసా ఇన్‌చార్జ్‌లు పట్టి సతీష్ బాబు, పగిడి రాజలింగు, మాజీ ఉపాధ్యక్షులు కామెర గణేష్, విక్టరీ అశోక్, కామెర మహేందర్ తదితరులు పాల్గొన్నారు.అలాగే సభ్యులు శంభోదు మనోజ్, ఐమాక్స్ ప్రసాద్, మామిడాల మధు, కేశవేణి హరికృష్ణ, కందుకూరి ప్రసాద్, వంశీ (ఆర్.కె.పి), సిరిపురం మేడి స్వామి, వెంకటస్వామి, బండి వంశీ, కుడిపూడి రాము, చింతల మహేష్, ఇప్ప చిరు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఫోటోగ్రఫీ రంగానికి సేవలందిస్తున్న ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అందరికీ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఫోటోగ్రఫీ వృత్తి మరింత అభివృద్ధి చెందాలని, ఫోటోగ్రాఫర్ల సంక్షేమం కోసం ఐక్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.



# ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గంట రవి కిరణ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**మన దునియా, ఆగస్ట్ 19,మంచిర్యాల జిల్లా**



మందమర్రి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ శాశ్వత సభ్యులు కీ.శే. గంట రవి కిరణ్ గారి 11వ రోజు పెద్దకర్మ కార్యక్రమానికి అసోసియేషన్ ప్రతినిధులు హాజరై, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అసోసియేషన్ తరఫున రూ.12,700/- (పన్నెండు వేల ఏడు వందల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబానికి అసోసియేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, కష్టకాలంలో సభ్యుల కుటుంబాలకు సహాయ సహకారాలు అందించడం తమ బాధ్యత అని అసోసియేషన్ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లకొండ కనకయ్య గౌడ్ పట్టణ అధ్యక్షులు పసుల వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి ఆడెపు అశోక్ కుమార్, కోశాధికారి బద్రి సతీష్, గౌరవ సలహాదారు జాడి ముకుందం, ఉపాధ్యక్షులు ఆర్. సుజిత్, మాజీ ఉపాధ్యక్షులు కామెర గణేష్, విక్టరీ అశోక్, కామెర మహేందర్, కార్యనిర్వహణ కార్యదర్శి పగిడి రాజలింగు, సభ్యులు సంబోదు మనోజ్, ఐమాక్స్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గంట రవి కిరణ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# జిల్లా ఇంచార్జి మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్





**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**



నిజామాబాద్, ఆగస్టు 19 : నిజామాబాద్ నగర పర్యటనకు విచ్చేసిన జిల్లా ఇంచార్జి మంత్రి డి.అనసూయ సీతక్కను కలెక్టర్ భవేష్ మిశ్రా బుధవారం రోడ్లు భవనాల శాఖ అతిథి గృహం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రితో పాటు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీలకు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. వారితో కొద్దిసేపు భేటీ అయ్యి పలు అంశాలపై చర్చించారు. కలెక్టర్ వెంట నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ తదితరులు ఉన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి








## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు పోలీస్ కళాబృందం ప్రత్యేక అవగాహన సదస్సు

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి**







నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ఆదేశాల మేరకు నిజామాబాద్ పోలీస్ కళాబృందం హెల్త్ డిపార్ట్మెంట్ ధర్పల్లి మండల లోని పోలీస్ స్టేషన్ పరిధిలో రేకులపల్లి గ్రామంలో చక్కని నాటిక పాటలతో అత్యవసర సమయంలో డయల్ 112 పై అవగాహన కల్పించారు. బాల్యవివాహాలను నిరోధించడం మరణాలను తగ్గించడం ఆరోగ్యం మూఢనమ్మకాలు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు మత్తు పదార్థాలు గంజాయి కి దూరంగా ఉండాలి రోడ్డు భద్రతలో భాగంగా హెల్మెట్ సీట్ బెల్ట్ ప్రధాన గురించి వివరించారు. మైనర్ డ్రైవింగ్ చేయడం వల్ల కలిగే ప్రమాదాలు అవగాహన కల్పించారు. వాహనదారులు హెల్మెట్ ధరించాలి హెల్మెట్ బరువు కాదు బాధ్యత ఆయన ఎస్ఐ సందీప్అన్నారు ఆటో డ్రైవర్లు సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపరాదు అతివేగం రాంగ్ రూట్లో మద్యం సేవించి వాహనాలు నడపరాదు ఒకవేళ పట్టుపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం సైబర్ నేరాగాల్లో పడకండి జాగ్రత్తగా ఉండాలి ఒకవేళ మోసపోతే 1930 కి ఫోన్ చేయాలని అవగాహన కల్పించారు గ్రామంలో ఎలాంటి గొడవలు జరగకుండా శాంతియుతంగా మెలగాలని అన్ని పండగల స్నేహపూర్వకంగా జరుపుకోవాలని మెలగాలని ఆపద వస్తే డయల్ 100 ఫోన్ చేయాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ధర్పల్లి ఎస్ఐ సందీప్ గ్రామ సర్పంచ్ రాజేందర్, రెడ్డి,మాజీ ఎంపీటీసీ కరుణాకర్ , ఉప సర్పంచ్, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# పోక్సో కేసులో నిందితుడికి రెండేళ్ల కఠిన కారాగార శిక్ష





**విధి నిర్వహణలో ఆదర్శంగా ఎస్ఐ తాజుద్దీన్**

**ప్రశంసా పత్రం అందజేసిన ములుగు జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ ఐపీఎస్**


**మన దునియా,గోవిందరావుపేట పస్రా:ఆగస్టు 19**

ములుగు ఫాస్ట్‌ట్రాక్ ప్రత్యేక పోక్సో కోర్టులో పోక్సో కేసుకు సంబంధించి తీర్పు వెలువడింది. వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నంబర్ 14/2023 కేసులో నిందితుడికి కోర్టు రెండేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.4,200 జరిమానా విధించింది.పోలీసుల వివరాల ప్రకారం.. వెంకటాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఐపిసి సెక్షన్లు 354-ఎ, 448, 290, 506తో పాటు పోక్సో చట్టంలోని సెక్షన్ 11(ఆర్) రెడ్ విత్ 12 కింద కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించి ములుగు ప్రత్యేక పోక్సో కోర్టు, ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి శ్రీమతి ఎస్.వి.పి. సూర్యచంద్ర కళ తీర్పు వెలువరించారు.కేసులో నిందితుడైన కొండాపూర్ గ్రామానికి చెందిన ల్యాదల్ల రాజనీకాంత్ (20)కు కోర్టు నేరం రుజువైన నేపథ్యంలో శిక్ష విధించింది. కేసు విచారణ సందర్భంగా పోలీసుల తరఫున సమర్థవంతంగా వాదనలు వినిపించారు.ఈ కేసుకు సంబంధించి మొదటి దశలో హెడ్ కానిస్టేబుల్ ఏ. బాలయ్య హెచ్ సి-393, ఎఫ్ఐఆర్ నమోదు చేయగా, అనంతరం ఎస్ఐ ఎస్కే తాజుద్దీన్ దర్యాప్తు నిర్వహించారు. కోర్టు మానిటరింగ్ అధికారిగా డీఎస్పీ శ్రీ కిషోర్ వ్యవహరించారు. ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా డి. రామ్‌సింగ్ కేసును వాదించారు. సీడీఓగా వై. శ్రావంతి వ్యవహరించారు.పోక్సో కేసుల్లో నేరస్తులకు శిక్ష పడేలా దర్యాప్తు, కోర్టు పర్యవేక్షణ, ప్రాసిక్యూషన్ సమన్వయంతో పనిచేస్తున్న పోలీసు అధికారులను ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

విధి నిర్వహణలో ఆదర్శంగా ఎస్ఐ తాజుద్దీన్

ప్రశంసా పత్రం అందజేసిన ములుగు జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ ఐపీఎస్

విధి నిర్వహణలో నిబద్ధత, సమయపాలన, నిజాయితీ, అంకితభావంతో సేవలందిస్తున్న పసర పోలీస్‌స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) ఎస్.కె. తాజుద్దీన్‌ను ములుగు జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్, ఐపీఎస్ అభినందించారు. ఆయన సేవలను గుర్తిస్తూ ప్రత్యేకంగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు.వెంకటాపూర్ పోలీస్‌స్టేషన్ క్రైమ్ నంబర్ 14/2023లో నమోదైన పోక్సో కేసులో నిందితుడికి రెండేళ్ల శిక్ష పడేలా కేసు దర్యాప్తు, న్యాయస్థానంలో కేసు పురోగతి తదితర అంశాల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించినందుకు ఎస్ఐ తాజుద్దీన్ సేవలను ఎస్పీ ప్రశంసించారు. 30-04-2026న ఈ కేసులో శిక్ష ఖరారైనట్లు ప్రశంసా ఎ ́ ( త ́ ం లో పేర్కొన్నారు. పోలీస్ శాఖలో ప్రజలకు న్యాయం అందించడమే ప్రధాన లక్ష్యంగా అధికారులు, సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ పేర్కొన్నా రు. కేసుల దర్యాప్తులో నాణ్యత,



Kekan Sudhir Ramnath, IPS,
Superintendent of Police,
Mulugu District,
Telangana.

C. No. /SP-CAMP/MLG/2026 Dated: 19.08.2026

LETTER OF COMMENDATION

Sri. **SK. TAJUDDIN, SUB-INSPECTOR OF POLICE** at PASRA Police Station, Mulugu District, has consistently demonstrated exceptional punctuality, sincerity, and dedication in his duties. His exemplary performance in securing the conviction (02) years on 30.04.2026 in **Cr. No. 14/2023 (POCSO Act) of PS VENKATAPUR** has been performed outstanding, and his hard work and commitment to service are highly appreciated.

(Kekan Sudhir Ramnath, IPS,)
Superintendent of Police,
Mulugu District,
Telangana.

To,
Sri SK. Tajuddin,
Sub-Inspector of Police,
Pasra Police Station,
Mulugu District.

న్యాయస్థానాల్లో సమర్థవంతమైన ప్రాసిక్యూషన్‌కు అవసరమైన సహకారం, బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేయడం పోలీసుల బాధ్యత అని తెలిపారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచే అధికారులు, సిబ్బందిని ప్రోత్సహించడం ద్వారా పోలీసు శాఖలో మరింత బాధ్యతాయుతమైన సేవా స్ఫూర్తి పెంపొందుతుందని అన్నారు. ప్రశంసా పత్రం అందుకున్న ఎస్ఐ తాజుద్దీన్ మాట్లాడుతూ, జిల్లా ఎస్పీ అందించిన ఈ గుర్తింపు తనకు మరింత ఉత్సాహాన్ని, బాధ్యతను పెంచిందన్నారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు, చట్టాన్ని కాపాడుతూ బాధితులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు.విధి నిర్వహణలో క్రమశిక్షణ, అంకితభావం, నిబద్ధతతో ముందుకు సాగుతున్న ఎస్ఐ తాజుద్దీన్‌ను పోలీసు అధికారులు, సిబ్బంది అభినందించారు. పోలీసు శాఖలో ప్రజా సేవకు అంకితమై పనిచేస్తున్న అధికారులకు ఇలాంటి ప్రశంసలు మరింత ప్రోత్సాహాన్ని అందిస్తాయని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం ఏ ఎస్పి మనన్ బట్ ఐపీఎస్. ములుగు అడిషనల్ ఎస్పీ సదానందం. ములుగు డిఎస్పి రవీందర్. తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని రైల్వే లైన్ కోసం మోతడకలో భూ సమీకరణకు క్యాబినెట్ ఆమోదం

**తొలిగా 2344.12 ఎకరాలు**

**ఇనాం భూముల్లో పట్టాదారులకు ఎల్‌పిఎస్ ప్యాకేజీ**

మన దునియా,అమరావతి: ఆగస్టు 19

అమరావతి రాజధాని రైల్వేలైన్ ఏర్పాటులో భాగంగా మోతడక గ్రామంలో మూడోదశ పూలింగుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఇప్పటి వరకూ రెండుదశల్లో చేపట్టిన సమీకరణ మూడోదశకూ విస్తరించింది. మంగళవారం జరిగిన క్యాబినెట్లో ఈమేరకు ఆమోదం తెలిపారు. పట్టణాభివృద్ధిశాఖకు సంబంధించి పలు అంశాలపై క్యాబినెట్లో చర్చించారు. అమరావతి మీదుగా ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం నంబూరు మధ్య నిర్మించనున్న కొత్త బ్రాడ్గేజ్ రైల్వే లైనుకు భూ సమీకరణ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. లైనుకు ఇరువైపులా 50 మీటర్ల చొప్పున మొత్తం 100 మీటర్ల బఫర్ జోన్‌తో పాటు ఇంటర్నల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి తాడికొండ మండలం మోతడక గ్రామంలో మొత్తం 2344.12 ఎకరాల భూమిని గ్రామ సభ తీర్మానం మేరకు ల్యాండ్ పూలింగ్ స్కీమ్ ద్వారా సేకరించేందుకు సిఆర్డిఏ నిర్ణయించింది. దీనిలో భాగంగా సమీకరణ ప్రకియకు నోటిఫికేషన్ ఇచ్చే అధికారాన్ని సిఆర్డిఏ కమిషనర్‌కు ఇస్తూ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతోపాటు తాడికొండ, కంతేరులోనూ భూ సమీకరణ చేయాల్సి ఉంటుంది.

**ఈనాం భూములకు ప్యాకేజీ**

రెండోదశలోని పెదపరిమి, వడ్డమాను, హరిశ్చంద్రాపురం, వైకుంఠపురం గ్రామాల్లో సుమారు 1100 ఎకరాల వరకూ దేవాదాయ భూమి ఉంది. ఇందులో 340 ఎకరాల వరకూ దేవస్థానం కింద ఉండగా మిగిలినది ఈనాం కింద ఉంది. వీటిల్లో 1958లోనే పట్టాదారు హక్కులు పొందిన



రైతులున్నారు. పూలింగు ఆలస్యంగా జరుగుతుండటంపై జరిగిన చర్చలో ఈనాం భూముల అంశం ముందుకు వచ్చింది. దీంతో నాలుగు గ్రామాల్లో ఈనాం భూములకు ఎల్‌పిఎస్ ప్యాకేజీ ఇవ్వాలని నిర్ణయించారు. వడ్డమానులో 70 ఎకరాలు, హరిశ్చంద్రాపురంలో 260 ఎకరాలు, వైకుంఠపురంలో సుమారు 400 ఎకరాలు, పెదపరిమిలో 100 ఎకరాల వరకూ ఈనాం భూములున్నాయి. ఆయా గ్రామాల్లో మరికొంత భూమి వివాదాస్పద లెక్కల్లో ఉంది. ఈ నేపథ్యంలో ఈనాం భూములకు పరిహారం ఇస్తే రైతులు ముందుకొచ్చి భూములు ఇస్తారని సిఆర్‌డిఏ అంచనా వేసింది. ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వృద్ధులకు,పిల్లలకు అన్నదానం కార్యక్రమం

**మన దునియా, ఆగస్ట్ 19,మంచిర్యాల జిల్లా**




మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ గౌతమ్ చారి తనయుడు రుద్ర పుట్టినరోజు సందర్భంగా మంచిర్యాల ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆనందా నిలయంలో 80 మంది వృద్ధులకు పిల్లలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదానం పండ్ల పంపిణీ చేయడం జరిగిందని. ఈ సందర్భంగా లయన్ డిస్ట్రిక్ట్ చైర్మన్ సోతుకు సుదర్శన్ అధ్యక్షులు పెండ్యాల గౌతమ్ చారి మాట్లాడుతూ. రుద్ర కు జన్మదిన శుభాకాంక్షలు చెబుతూ. మందమర్రి లయన్స్ క్లబ్ నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు గౌతమ్ చారి ముందు ముందు మరెన్నో చక్కటి సేవ కార్యక్రమాలు చేయాలని లైన్స్ క్లబ్ ద్వారా సేవ చేయడం అనేది పూర్వజన్మ సుకృతం మని ఇలాంటి చక్కటి కార్యక్రమాలకు అధ్యక్షులకు మా క్లబ్ సభ్యులందరం సహాయ సహకారాలు అందిస్తామని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుల కుటుంబ సభ్యులు పెండ్యాల రాములు, స్వరూప, వర్షిత, శ్రీ కృతి, లయన్స్ క్లబ్బు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ది విగ్రహం వ్యవహారంలో ఇద్దరు సీఐల బదిలీ?

**మన దునియా,వరంగల్ జిల్లా,నర్సంపేట:ఆగస్టు19**




నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, దివంగత నేత పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహం వ్యవహారం ఇప్పుడు పోలీసు శాఖలోనూ ప్రకంపనలు రేపుతోందా? విగ్రహ ఏర్పాటును అడ్డుకోలేకపోవడం, కొందరికి అనుకూలంగా వ్యవహరించారనే ఆరోపణల నేపథ్యంలో ఇద్దరు సీఐలపై బదిలీ వేటు పడినట్లు సమాచారం.నెక్కొండ, దుగ్గొండి సీఐలను బదిలీ చేసి వీఆర్‌కు అటాచ్ చేసినట్లు పోలీసు వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. వారి స్థానాల్లో కొత్త అధికారులను నియమించినట్లు సమాచారం. ఈ బదిలీలకు పెద్ది విగ్రహం వ్యవహారమే ప్రధాన కారణమన్న చర్చ పోలీసు వర్గాల్లో వినిపిస్తోంది.

**విగ్రహం ఏర్పాటుపై వివాదం**

పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహం ఏర్పాటుకు సంబంధించి చోటుచేసుకున్న పరిణామాలు రాజకీయంగా, పోలీసు శాఖలోనూ చర్చకు దారితీశాయి. విగ్రహం ఏర్పాటును అడ్డుకోవడంలో అధికారులు విఫలమయ్యారనే ఆరోపణలు వినిపించగా, మరికొందరు అధికారులు ఒక వర్గానికి అనుకూలంగా వ్యవహరించారనే విమర్శలు తెరపైకి వచ్చాయి.ఈ పరిణామాల నేపథ్యంలోనే నెక్కొండ, దుగ్గొండి సీఐల బదిలీ జరిగిందన్న ప్రచారం ప్రస్తుతం హాట్‌టాపిక్‌గా మారింది.

**సీపీ ఉత్తర్వులతో మార్పులు?**

సీపీ శ్వేతా ఉత్తర్వుల మేరకు ఇద్దరు సీఐలను వీఆర్‌కు అటాచ్ చేసినట్లు సమాచారం. ఆయా స్థానాల్లో కొత్త అధికారులను నియమించినట్లు తెలుస్తోంది. అయితే ఈ బదిలీలపై పోలీసు శాఖ నుంచి అధికారికంగా పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది.

**అసలు కారణం ఏమిటి?**

ఇద్దరు సీఐల బదిలీ సాధారణ పరిపాలనా ప్రక్రియలో భాగమా? లేక పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహం వ్యవహారంలో చోటుచేసుకున్న పరిణామాలే కారణమా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.విగ్రహం వ్యవహారం ఇద్దరు పోలీసు అధికారుల పోస్టింగులపై ప్రభావం చూపిందన్న ప్రచారం నిజమైతే, దీనిపై ఉన్నతాధికారుల స్థాయిలో ఏమైనా నివేదికలు అందాయా? అనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి.

# రూ”164 కోట్లతో మంథనిలో అభివృద్ధి పనులు: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు!

**మన దునియా,పెద్దపల్లి జిల్లా:ఆగస్టు 19**



పెద్దపల్లి జిల్లా మంథని నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , తుమ్మల నాగేశ్వరరావుతో పాటు. ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా వారు పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. మంథని నియోజకవ ర్గంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు ఉమ్మడిగా పాల్గొని రూ.164 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మంథని బ్రిడ్జి రోడ్డు నుంచి బస్సు డిపో వరకు రూ” 15 కోట్లతో రోడ్డు వెడల్పు డ్రెయిన్, సెంట్రల్ లైటింగ్,పనులను చేపట్టారు. ఈ సంద ర్భంగా నిర్వ హించిన సమావేశంలో మంత్రులు మాట్లా డుతూ...మంథని ప్రాంతాభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందన్నారుఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, గడిచిన రెండు సంవత్సరాల కాలంలో మంథని నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం దాదాపు రూ.800 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిందని స్పష్టం చేశారు. అందులో భాగంగానే నేడు రూ.164 కోట్లతో వివిధ సంక్షేమ, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసుకున్నామని తెలిపారు. గోదావరి నదిపై ప్రతి పాదిత బ్రిడ్జి నిర్మాణా నికి అవసరమైన నిధులను కూడా ప్రభుత్వం ఇప్పటికే మంజూరు చేసిందని వివరించారు. ఎన్ని కల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని క్రమంగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామని ఆయన చెప్పారు.

నేపథ్యంలోనే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడు తూ, ఉమ్మడి రాష్ట్రం లో మంథని ప్రాంతానికి ఎనలేని సేవలుందించిన దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, మాజీ స్పీకర్ శ్రీపాద రావుల సేవలను స్మరించుకు న్నారు. ఈ నియోజ కవర్గ పురోగతికి రూ.800 కోట్ల నిధు లు కేటాయించడం శుభపరిణామమన్నారు. యువతకు ఉపాధి, సాంకేతిక శిక్షణ అవకాశాలను విస్తరించేందుకు మంథనిలో రూ.20 కోట్ల వ్యయంతో న్యాక్ సెంటర్‌ను మంజూరు చేసినట్లు ఆయన చెప్పారు.

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## దుమ్ముగూడెం లో వ్యక్తి పై హత్యాయత్నం...

**మన దునియా,భద్రాద్రి కొత్తగూడెం దుమ్ముగూడెం:ఆగస్టు 19**



భద్రాద్రి కొత్తగూడెం దుమ్ముగూడెం మండలం దుమ్ముగూడెం గ్రామానికి చెందిన గౌరారపు నరసింహారావు అనే సెర్ప్ ఉద్యోగిపై కొందరు గుర్తు తెలియని దుండగులు మంగళవారం అర్ధ రాత్రి దాడి చేసి హత్యాయత్నం చేశారు. మంగళవారం అర్ధ రాత్రి కుటుంబ సభ్యులతో ఇంటిలో ఉన్న నరసింహారావు వద్దకు ద్విచక్ర వాహనంపై వచ్చిన కొందరు దుండగులు కుటుంబ సభ్యుల ముందే నరసింహారావును విచక్షణ రహితంగా భుజం ఇతర అవయవాలపై పొడిచి, వారి ద్విచక్ర వాహనం వెంట లాక్కొని వెళ్లారు. కొద్దిసేపటి తర్వాత వారి కుటుంబ సభ్యులను విషయం బయటకు చెబితే అందరిని చంపేస్తాను అంటూ ఫోన్ ద్వారా బెదిరించిన దుండగులు నరసింహారావును స్వగ్రామమైన దుమ్ముగూడెంలోకి తీసుకువచ్చి ఒకచోట పడేసి పరారయ్యారు. స్థానికులు, కుటుంబ సభ్యులు స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్కు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చే ప్రయత్నం చేసినప్పటికీ ఆయన ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో 100కు డయల్ చేసి విషయం తెలియజేయడంతో పోలీసులు సంఘటన స్థలానికి ఆలస్యంగా చేరుకున్నారు. బాధితుడికి తీవ్ర రక్తం స్రావం జరుగుతుండడంతో అప్రమత్తమైన స్థానికులు క్షతగాత్రుడిని ములకపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా అక్కడ వైద్యాధికారి సిబ్బంది ఫోన్ లతోపాటు ఎవరి ఫోన్లు లిఫ్ట్ చేయకపోగా నేరుగా వైద్యాధికారి క్వార్టర్స్ కి వెళ్లి సమాచారం ఇచ్చే ప్రయత్నం చేసినప్పటికీ ఆయన అందుబాటులోకి రాలేదు. తప్పనిసరి పరిస్థితుల్లో ప్రాథమిక వైద్యం చేసిన ములకపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది క్షతగాత్రుని భద్రాచలం వైద్యశాలకు తరలించారు. సెర్ప్ ఉద్యోగి నరసింహారావు పరిస్థితి ప్రస్తుతం ఆందోళనకరంగా ఉన్నట్లు సమాచారం.

## SIR ఫేజ్-2పై ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశం

- **అర్హులైన ప్రతి ఓటరుకు ఓటు హక్కు దక్కేలా కృషి చేయాలి: ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్**

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

ఎస్ఐఆర్ ఫేజ్–2లో భాగంగా ఓటర్ల జాబితా ముసాయిదా విడుదలైన నేపథ్యంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిజామాబాద్ పట్టణంలోని ఎంకే గార్డెన్స్‌లో నిర్వహించారు. సమావేశానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ , టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్గారు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీమతి సీతక్క, జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ..ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన హక్కు అని అన్నారు. ఎస్ఐఆర్ ఫేజ్–2లో భాగంగా విడుదలైన ముసాయిదా ఓటర్ల జాబితాను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలను కలిపి సుమారు 1.50 లక్షల ఓట్లు ముసాయిదా జాబితాలో గల్లంతైనట్లు గుర్తించామని తెలిపారు. ఈ అంశాన్ని పార్టీ నాయకులు అత్యంత సీరియస్‌గా తీసుకోవాలని, బూత్ స్థాయిలో గల్లంతైన ఓట్ల వివరాలను పరిశీలించి అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు తిరిగి ఓటర్ల జాబితాలో నమోదయ్యేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ప్రతి నియోజకవర్గం, ప్రతి మండలం, ప్రతి గ్రామం, ప్రతి పోలింగ్ బూత్ పరిధిలో నాయకులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని షబ్బీర్ అలీ సూచించారు. గల్లంతైన ఓట్లను గుర్తించడంతో పాటు, ఓటరు పేరు ఎందుకు తొలగించబడిందనే వివరాలను పరిశీలించి, అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోకుండా అవసరమైన ప్రక్రియను పూర్తి చేయించాలన్నారు.కేవలం పార్టీ నాయకులు మాత్రమే కాకుండా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఈ కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకోవాలని అన్నారు. బూత్ స్థాయిలో ఓటర్లతో నేరుగా మాట్లాడి, జాబితాలో వారి పేర్లు ఉన్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించాలని సూచించారు.ప్రజాస్వామ్యంలో ప్రతి అర్హుడైన పౌరుడికి ఓటు హక్కు ఉండటం అత్యంత ముఖ్యమని, ఎలాంటి కారణంతోనైనా అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని షబ్బీర్ అలీ అన్నారు. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించి, అవసరమైన పత్రాలు, అభ్యంతరాలు, దరఖాస్తుల విషయంలో వారికి సహకరించాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో.. నిజామాబాద్ మేయర్ ఉమారాణి, ఎమ్మెల్యే మదన్ మోహన్, సునీల్ రెడ్డి, వినయ్ రెడ్డి, యూసుఫ్ అలీ, కాసుల బాలరాజ్, అరికెల నరసరెడ్డి, ఆకుల లలిత, కార్పొరేషన్ డీసీసీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, డీసీసీ అధ్యక్షులు మల్లికార్జున్, కార్పొరేషన్ చైర్మన్లు మనాల మోహన్ రెడ్డి, ఇరవత్రి అనిల్, కేశ వేణు, రైతు కమిషన్ సభ్యులు గడుగు గంగాధర్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణలో లిక్కర్ లవర్స్‌కు బిగ్ షాక్..

**భారీగా పెరగనున్న మద్యం ధరలు**

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు19**




రాష్ట్రంలో త్వరలోనే మద్యం ధరలు 'ప్రియం'కానున్నాయి. తయారీ వ్యయం గణనీయంగా పెరిగిన నేపథ్యంలో తమకు చెల్లించే బేసిక్ ప్రైస్ ను సవరించాలని డిస్టిలరీలు ప్రభుత్వాన్ని ఇప్పటికే కోరిన విషయం తెలిసిందే. దీనిపై ప్రభుత్వం ప్రైస్ ఫిక్సేషన్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ మద్యంపై 8శాతం వరకు ధరలను పెంచవచ్చని సిఫార్సు చేస్తూ నివేదిక ఇచ్చినట్టు సమాచారం. డిస్టిలరీల డిమాండ్ ను నెరవేర్చటమే కాకుండా రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకునేందుకుగాను ఎక్సయిజ్ శాఖ ఈ కసరత్తు చేసింది. మద్యం ధరల పెంపుపై కమిటీ ఇచ్చిన నివేదికను ఇప్పటికే ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపించినట్టుగా తెలిసింది. సీఎం ఆమోద ముద్ర లభించగానే ధరలను సవరించనున్నట్టు సమాచారం.

# పోచారం మాకొద్దు.. బాన్సువాడ కాంగ్రెస్ నాయకుల నినాదాలు









**అధికార పార్టీ నాయకులు హల్చల్**

**పోచారం శ్రీనివాస్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్**

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

నగరంలో బాన్సువాడ కాంగ్రెస్ నాయకులు హల్‌చల్ చేశారు. పోచారం శ్రీనివాస్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. నగరంలో బాన్సువాడ కాంగ్రెస్ నాయకులు హల్ చల్ చేశారు. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని పార్టీ సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించారు.

పోచారం శ్రీనివాస్ రెడ్డి, దుబ్బలోని ఎంకే గార్డెన్ వద్ద..

నిజామాబాద్ నగరంలోని దుబ్బప్రాంతంలోని ఎంకే గార్డెన్‌లో పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పీసీసీ చీఫ్ బొమ్మ మహేష్‌కుమార్ గౌడ, ఉమ్మడి జిల్లా ఇన్‌ఛార్జి, మంత్రి సీతక్క హాజరయ్యారు. అయితే ఈ సమావేశానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి వర్గం కాంగ్రెస్ నాయకులు గార్డెన్ ఎదుట బైఠాయించారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి తమకు అవసరం లేదని నినదించారు. వెంటనే ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని నినాదాలు చేశారు. బాన్సువాడలో పోచారం తీరుతో కాంగ్రెస్ పార్టీతో తీవ్ర నష్టం ఏర్పడుతోందన్నారు. ఆయన నిర్ణయాల కారణంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులకు అన్యాయం జరుగుతోందన్నారు. వెంటనే ఆయనను పార్టీ నుంచి తొలగించాలని పేర్కొంటూ ధర్నాకు దిగారు

**ఫస్ట్ వార్త 1:**

.సర్కార్ పార్టీ శ్రేణులపై, సీతక్క అసంతృప్తి

నిజామాబాద్ ఎస్వైఆర్ ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో కాంగ్రెస్ శ్రేణులు ఆశించిన స్థాయిలో చురుగ్గా పనిచేయడం లేదని జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పార్టీకి బలమైన క్యాడర్ ఉన్నప్పటికీ ఓటరు జాబితా సవరణలో కనిపిస్తున్న నిర్లక్ష్యం భవిష్యత్తులో నష్టం కలిగించే అవకాశం ఉందని హెచ్చరించారు. అర్హులైన ప్రతి ఓటరును జాబితాలో కాపాడుకోవడం పార్టీ శ్రేణుల ప్రధాన బాధ్యతగా భావించాలని స్పష్టం చేశారు. బుధవారం నగరంలోని ఫంక్షన్ హాల్లో ఉమ్మడి జిల్లా ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ పేజీ- 2)పై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో మంచి ఆదరణ ఉందని, రాష్ట్రంలో అత్యధిక సర్పంచి స్థానాలను గెలుచుకున్న ఘనత జిల్లాకు దక్కిందని గుర్తుచేశారు. ఈ విజయాల వెనుక కార్యకర్తల కష్టం ఉందన్నారు. అదే స్ఫూర్తిని ఎస్ఐఆర్ ప్రక్రియలోనూ చూపించాలని సూచించారు. పీసీసీ చీఫ్ నాయకత్వంలో సమన్వయంతో పనిచేసి ప్రతి ఓటును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

**కాంగ్రెస్ పార్టీభగ్గుమన్న వర్గపోరు**

**సమీక్షా సమావేశం గేటు వద్ద బాన్సువాడ కాంగ్రెస్ నేతల ధర్నా..**

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

నిజామాబాద్ లో కాంగ్రెస్ పార్టీ అంతర్గత విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. బుధవారం నిర్వహించిన కాంగ్రెస్ సమీక్షా సమావేశానికి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ హాజరైన వేళ.. బాన్సువాడ రాజకీయాలు వేడెక్కాయి. ఇటీవల పోచారం శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వారు తీవ్రంగా తప్పుబట్టారు. ఈ మేరకు పోచారం వ్యాఖ్యలను నిరసిస్తూ ఆ నియోజకవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు సమావేశం వేదిక గేటు వద్ద ధర్నాకు దిగారు. పార్టీ మారిన అనంతరంకాంగ్రెస్ పార్టీపై, కాంగ్రెస్ నాయకులపై విమర్శలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కాంగ్రెస్లోకి వచ్చి పార్టీ నేతలనే లక్ష్యంగా చేసుకుని వ్యాఖ్యలు చేయడం పట్ల వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సమీక్షా సమావేశానికి పోచారం హాజరైన నేపథ్యంలోనే కాంగ్రెస్ నేతలు ఒక్కసారిగా ఆందోళనకు దిగడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పార్టీ అధిష్ఠానం సమక్షంలోనే వర్గ విభేదాలు బహిర్గతం కావడం చర్చనీయాంశంగా మారింది. బాన్సువాడ కాంగ్రెస్లో నెలకొన్న విభేదాలకు వెంటనే పరిష్కారం చూపాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు.

## విద్యకు తొలి ప్రాధాన్యత.. విద్యతోనే జీవితాల్లో మార్పు మంత్రి వివేక్, ఎంపీ వంశీకృష్ణ

**మన దునియా, ఆగస్ట్19, మంచిర్యాల జిల్లా,**

చెన్నూరు మండలం కిష్టంపేట గ్రామంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ.1.45 కోట్ల వ్యయంతో చేపట్టిన రెనోవేషన్ పనులు పూర్తికావడంతో నూతనంగా నిర్మించిన మొదటి అంతస్తును రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే కళాశాలకు విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బోర్‌వెల్ ఏర్పాటు చేయించినందుకు మంత్రి వివేక్ వెంకటస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల పరిస్థితి బాగాలేదని తెలుసుకున్న వెంటనే స్పందించిన మంత్రి, అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఆదేశాలు జారీ చేసి కళాశాల రూపురేఖలు మార్చేందుకు సహకరించారని అన్నారు. కళాశాల అభివృద్ధికి అందించిన సహకారానికి మంత్రి, ఎంపీకి ధన్యవాదాలు తెలిపారు. విద్యకు అత్యంత ప్రాధాన్యత: మంత్రి వివేక్ మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. తన నియోజకవర్గంలో విద్యకు మొట్టమొదటి ప్రాధాన్యత ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. విద్యా రంగం అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించేందుకు తాము ఎల్లప్పుడూ ముందుంటామని హామీ ఇచ్చారు.గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలన్నదే తమ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థులు అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

విద్యతోనే జీవితాల్లో మార్పు: ఎంపీ వంశీకృష్ణ





పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ.. కాకా వెంకటస్వామి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా విద్యకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. విద్యతోనే మన జీవితాలను మెరుగుపరుచుకోవచ్చని, విద్యార్థులకు నాణ్యమైన విద్యా వసతులు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, ప్రభుత్వ విద్యా సంస్థలను మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎంపీ వంశీకృష్ణ తెలిపారు.కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
ఆగస్టు । గురువారం । 20 । 2026



# దస్.. బీస్.. తీస్!





**హైదరాబాద్ చుట్టూ 22ఏ భూముల గేమ్..చేంజర్!!**

**తెర వెనుక మరో కథ..?**

**అసైన్డ్ భూములపై బడా కన్ను..?**

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు19**

రాష్ట్రంలోని నిషేధిత భూముల జాబితా 22ఏ ఒక్కసారిగా కలకలం రేపుతోంది. వేలాది ఎకరాలు ఈ జాబితాలోకి చేరడంతో సామాన్య ప్రజలు ఆందోళనలో ఉన్నారు. ఇళ్లు, కాలనీలు, వ్యవసాయ భూములు సైతం బ్లాక్‌లిస్ట్‌లో ఉన్నాయనే ప్రచారంతో రెవెన్యూ కార్యాలయాల చుట్టూ రద్దీ పెరిగింది. “ఎవరికీ అన్యాయం జరగదు. వివాదం లేని భూములను విడుదల చేస్తాం” అని ప్రభుత్వం ప్రకటించినా, తెరవెనుక మరో లెక్కలు నడుస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**అసైన్డ్ భూములపై బడా కన్ను..?**

గత కొన్ని నెలలుగా రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో అసైన్డ్ భూముల వ్యవహారం వేడెక్కింది. రియల్ ఎస్టేట్ సంస్థలు, బడా వ్యాపారులు ఈ భూములపై కన్నేశారు. రైతులకు ఆశలు చూపి ఎకరాకు 40 లక్షల నుంచి కోటి రూపాయల వరకు ముందస్తు ఒప్పందాలు జరుగుతున్నట్లు సమాచారం. ఖాళీ స్టాంప్ పేపర్లపై సంతకాలు చేయించుకున్న ఘటనలు కూడా వెలుగులోకి వచ్చాయి.

**రికార్డుల మార్పే అసలు ఆటలా..?**

22ఏ జాబితాలో సవరణలు చేసే పేరుతో రెవెన్యూ రికార్డులు మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసైన్డ్ భూములను పట్టా భూములుగా మార్చేందుకు “డేటా కరెక్షన్” పేరుతో దరఖాస్తులు పెడుతున్నారనే ఆరోపణ ఉంది. ముఖ్యంగా రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం, మహేశ్వరం ప్రాంతాల్లో ఇది ఎక్కువగా ఉంది. ఫోర్త్ సిటీ ప్రాజెక్టు ఆనుకొని ఉండటంతో ఇక్కడ భూములకు గిరాకీ విపరీతంగా పెరిగింది. మహేశ్వరం మండలంలో గత 3 నెలల్లోనే వేల ఎకరాలపై మాటలు కుదిరినట్లు తెలుస్తోంది. శ్రీనగర్ గ్రామంలోని కొన్ని సర్వే నంబర్ల భూములపైనా ఇదే చర్చ నడుస్తోంది.అసెంబ్లీ సమావేశాల్లో మంఖాల్‌లో 47 ఎకరాల రికార్డులు మారాయనే ఆరోపణలు కూడా ప్రస్తావనకు వచ్చాయి.

**22ఏ కొత్తది కాదు, కలవరం ఇప్పుడే ఎందుకు?**

వాస్తవానికి 22ఏ జాబితా ధరణికి ముందు నుంచే ఉంది. గత ఏడాది ఏప్రిల్ నుంచి నవంబర్ మధ్య కలెక్టర్లు ఈ జాబితాలను ఐజీ రిజిస్ట్రేషన్లకు పంపారు. అవి భూభారతి వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ కూడా అయ్యాయి. “ఇప్పుడు రిజిస్ట్రేషన్లకు వెళ్తున్నారు కాబట్టి బయటపడుతోంది” అని అధికారులు చెబుతున్నారు. అయితే నిషేధిత జాబితాలో ఇష్టానుసారంగా పేర్లు చేర్చడం, తమకు కావాల్సిన భూములను తొలగించడం జరుగుతోందనే విమర్శలు వస్తున్నాయి.

**నగరానికి 15-20 కి.మీ పరిధిలో కోట్ల వ్యాపారం!**

హైదరాబాద్ నగరానికి 15 నుంచి 20 కిలోమీటర్ల పరిధిలో ఎకరా 10 నుంచి 20 కోట్ల వరకు పలుకుతోంది. అలాంటి చోట అసైన్డ్ భూములను తక్కువ ధరకు చేజిక్కించుకునేందుకు పెద్ద ఎత్తున ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రభుత్వంలోని కొందరు ప్రముఖులు, రాజకీయ నాయకులు, బినామీల పేర్లతో ఈ డీల్స్ జరుగుతున్నాయనే విమర్శలు ఉన్నాయి.. అధికార వర్గాలు మాత్రం వీటిని ఖండిస్తున్నాయి.


**తప్పు చేస్తే చర్యలు తప్పవు..**

**అధికారుల సీరియస్.. వివరణ..**

“నిబంధనల ప్రకారం మాత్రమే చర్యలు ఉంటాయి. తప్పు చేస్తే చర్యలు తప్పవు” అని అధికారులు స్పష్టం చేస్తున్నారు. కానీ లక్ష కోట్ల విలువైన భూములు స్తంభించడంతో సామాన్యుడు ఇబ్బంది పడుతున్నాడు. బ్యాంకు లోన్లు ఆగిపోయాయి, అమ్మకాలు నిలిచిపోయాయి. 22ఏ సవరణ ముసుగులో అసైన్డ్ భూముల పెద్ద ఎత్తున బదలాయింపు జరుగుతుందా? లేక నిజంగానే వివాదరహిత భూములకు న్యాయం జరుగుతుందా? అనేది రాబోయే రోజుల్లో తేలనుంది. ఇది కేవలం భూముల సమస్య మాత్రమే కాదు, ప్రజల నమ్మకానికి సంబంధించిన అంశం..ఇది కేవలం భూమి సమస్య కాదు, ప్రజా నమ్మకానికి యుద్ధం అనేది తెలుస్తుంది.

## టిమ్స్’ సందర్శనకు వెళ్లకుండా బీఆర్ఎస్ నేతల హౌస్ అరెస్ట్

**మన దునియా,హైదరాబాద్,సనత్‌నగర్:ఆగస్టు19**



సనత్‌నగర్ టిమ్స్ ఆసుపత్రిని సందర్శించేందుకు వెళ్లకుండా బీఆర్ఎస్ నేతలను పోలీసులు ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేశారు. గండిపేట మండలంలో మాజీ మంత్రి హరీశ్ రావు, అదేవిధంగా సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను పోలీసులు నిర్బంధించారు.కోకాపేటలోని హరీశ్ రావు నివాసం వద్ద నార్సింగి పోలీసులు మోహరించడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఏసిపి రమణ గౌడ్, ఇన్స్పెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో భారీగా బందోబస్త్ నిర్వహిస్తున్నారు. ఆయన హౌస్ అరెస్ట్ విషయం తెలుసుకున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి అక్కడికి చేరుకున్నారు. అయితే బీఆర్ఎస్ నేతలకు అనుమతి లేదంటూ పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఇదిలా ఉండగా, బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్‌ను బండ్లగూడ జాగీర్‌లోని పెబెల్ సిటీలో ఆయన నివాసంలో పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ చర్యపై ప్రవీణ్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పోలీసుల అక్రమ నిర్బంధాలు, హౌస్ అరెస్టులను మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. ఆసుపత్రుల్లోని లోపాలు, ప్రభుత్వ వైఫల్యాలు బయటపడతాయనే భయంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష నేతలను అడ్డుకుంటోందని ఆరోపించారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే హౌస్ అరెస్ట్ చేయడం దుర్మార్గమని హరీశ్ రావు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అప్రకటిత ఎమర్జెన్సీ తరహాలో పోలీసుల నిర్బంధాలతో ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు ప్రయత్నిస్తోందని విమర్శించారు.

## కొండ సుస్మిత వ్యాఖ్యలు సీఎం ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఉన్నాయి:

**ఎంపీ మల్లు రవి**

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు19**

కాంగ్రెస్ మంత్రి కొండ సురేఖ కూతురు కొండ సుస్మిత సీఎం రేవంత్ రెడ్డి పై సంచలన వ్యాఖ్యలు చేసింది. ఇటీవల పరకాల పర్యటనలో సీఎం రేవంత్ పాల్గొని..వచ్చే ఎన్నికల్లో పరకాల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. దీనిపై కొండ సుస్మిత స్పందిస్తూ.. సీఎం రేవంత్ రెడ్డి టార్గెట్?గా సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. పరకాల లో రేవూరి ప్రకాశ్ రెడ్డి పోటీ చేస్తారని రేవంత్ రెడ్డి ఎలా ప్రకటిస్తారని? పరకాలలో రేవూరి ఎవరికైనా తెలుసా అని ప్రశ్నించారు. ఎన్నికలకు ఇంకా రెండేళ్ల సమయం ఉండగా అప్పుడే ఎలా అభ్యర్థిని ప్రకటిస్తారని నిలదీశారు. అలాగే మరికొన్ని సంచలన వ్యాఖ్యలు చేశారు. కాగా కొండ సుస్మిత చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీ, క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్ మల్లు రవి స్పందించారు. ఆమె చేసిన వ్యాఖ్యలపై వివరణ కోరుతామని, ఆమె చేసిన వ్యాఖ్యలు సీఎం రేవంత్ రెడ్డి ప్రతిష్ఠను దెబ్బతీసేలా ఉన్నాయని మల్లు రవి అభిప్రాయపడ్డారు. అలాగే తాజా పరిణామాలపై చర్యలు తీసుకుంటామని మల్లు రవి మీడియాతో చెప్పుకొచ్చారు.



## ఉద్యోగుల జంగ్ సైరన్..

**పీఆర్సీ సాధనకు ఇక ప్రత్యక్ష పోరాటం..**

**27న కలెక్టరేట్ల వద్ద ధర్నా.. 1న పెన్షన్ ఆందోళన**

**సెప్టెంబర్ 10న ‘చలో హైదరాబాద్’ నిర్వహణ**

**రాష్ట్ర సర్కార్‌కు ఉద్యోగుల జేఏసీ అల్టిమేటం**

**మన దునియా,హైదరాబాద్:ఆగస్టు 19**



మూడేండ్లుగా పత్తాలేని పీఆర్సీ కోసం ప్రభుత్వ ఉద్యోగులు జంగ్ సైరన్ మోగించారు.రెండో పీఆర్సీ సాధనకు సమరశంఖాన్ని పూరించారు. సెప్టెంబర్ 10లోగా రెండో పీఆర్సీ ప్రకటించాలని సర్కార్‌కు అల్టిమేటం జారీచేశారు. పీఆర్సీ కమిటీ నుంచి తక్షణమే నివేదిక తెప్పించుకుని.. సెప్టెంబర్ 10లోపు మెరుగైన ఫిట్‌మెంట్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. లేదంటే సెప్టెంబర్ 10న లక్షలాది మంది ఉద్యోగులతో హైదరాబాద్‌లో కదం తొక్కుతామని.. ఉద్యోగు ల సత్తా చూపుతామని హెచ్చరించారు. మంగళవారం హైదరాబాద్ నాంపల్లి టీఎన్జీవో భవన్‌లో ఎంప్లాయిస్ జేఏసీ సమావేశాన్ని నిర్వహించారు. ఉద్యోగుల సమస్యలు, డిమాండ్ల పరిష్కారంలో సర్కార్ వహిస్తున్న అలసత్వాన్ని సమావేశంలో పాల్గొన్న నేతలు తీవ్రంగా నిరసించారు.భేటీ అనంతరం జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏ శ్రీనివాసరావు మూడు దశల ఉద్యమ కార్యాచరణ ప్రకటించారు. మొదటి దశలో ఈ నెల 27న కలెక్టరేట్ల ఎదుట ధర్నా, రెండో విడతలో సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినోత్సవం పేరిట నిరసనలు, సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్‌కు జేఏసీ పిలుపు ఇచ్చింది. పీఆర్సీ సాధనలో రాజీపడబోమని.. ఉద్యమంతోనే పరిష్కరించుకుంటామని తేల్చిచెప్పారు. ఉద్యోగుల 64 డిమాండ్ల పరిశారంపై సీఎం, డిప్యూటీ సీఎం, క్యాబినెట్ సబ్ కమిటీ, అధికారుల కమిటీలు అనేక హామీలిచ్చారని, వీటిలో కొన్నింటి ఊసేలేదని జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్, సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తంచేశారు. సమావేశంలో జేఏసీ నేతలు పుల్గం దామోదర్‌రెడ్డి, ముజీబ్ హుస్సేనీ, బీ శ్యామ్, సీహెచ్ రవి, వంగ రవీందర్‌రెడ్డి, జీ సదానందంగౌడ్, మధుసూదన్‌రెడ్డి, స్థితప్రజ్ఞ, రామారావు, నోరి శ్రీనేష్‌కుమార్, కృష్ణాయాదవ్, భిక్షంగౌడ్, ఉమాదేవి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## కొండ సురేఖ జన్మదిన వేడుకల్లో సుస్మిత ఘాటు వ్యాఖ్యలు

**పరకాలలో ఇప్పటికీ ‘పచ్చ కాంగ్రెస్’నే నడుస్తోంది.. అచ్చ కాంగ్రెస్ కాదు**

**కొండ మురళికి ఎమ్మెల్సీ హామీ ఏమైంది?**

**రేవంత్‌రెడ్డిని నిలదీసిన సుస్మిత**

**పరకాల నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తా.. గెలిచి 20 ఏళ్లు కొనసాగుతా**

**మన దునియా,వరంగల్/పరకాల:ఆగస్టు19**



మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకల సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సుస్మిత చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని ఉద్దేశించి ఆమె ఘాటు వ్యాఖ్యలు చేశారు. కొండా మురళికి ఎమ్మెల్సీ పదవి ఇస్తానన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని సూచించారు. పీసీసీ అధ్యక్ష పదవికి రేవంత్‌రెడ్డిని ప్రతిపాదించింది కొండా సురేఖేనని సుస్మిత గుర్తుచేశారు.కొండా మురళికి ఎమ్మెల్సీ పదవి ఇస్తానని గతంలో చెప్పారని, ఆ హామీని ఎందుకు అమలు చేయలేదో ముఖ్యమంత్రి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక బీసీ బిడ్డకు ఎమ్మెల్సీ పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఈ విషయంపై మైసమ్మ వద్ద ప్రమాణం చేయాలని సవాల్ చేశారు.

**‘ముఖ్యమంత్రి అయితే కళ్లునెత్తికెక్కాయా?’**

ముఖ్యమంత్రి అయిన తర్వాత రేవంత్‌రెడ్డికి కళ్లునెత్తికెక్కాయా అంటూ సుస్మిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాను ఎవరికీ భయపడనని స్పష్టం చేశారు. కొండా దంపతుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని విమర్శించారు. మాటలు మార్చడం సరికాదని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని సూచించారు.పరకాల నియోజకవర్గంలో ప్రస్తుతం ఎన్నికలు నిర్వహిస్తే ఎవరు గెలుస్తారో ప్రజలకు తెలుసని అన్నారు. రేవంత్‌రెడ్డి, రేవూరి ప్రకాశ్‌రెడ్డిలకు పరకాల ప్రజలే సమాధానం చెబుతారని వ్యాఖ్యానించారు.వచ్చే ఎన్నికల్లో తాను పరకాల నుంచి ఎమ్మెల్యేగా పక్కాగా పోటీ చేస్తానని ప్రకటించారు.

**‘నేనే ఎమ్మెల్యే అభ్యర్థిని’**

పరకాలలో తనకు ప్రజల మద్దతు ఉందని, తాను వ్యవసాయం చేసే కుటుంబం నుంచి వచ్చినప్పటికీ రాజకీయాల్లోనూ రాణిస్తానని సుస్మిత అన్నారు. త్వరలోనే పరకాలలో ఇల్లు నిర్మించుకుంటానని తెలిపారు. ఈసారి ఎమ్మెల్యేగా గెలిచి మరో 20 ఏళ్లపాటు ఎమ్మెల్యేగా కొనసాగుతానని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్‌లో అచ్చ కాంగ్రెస్ కంటే ‘పచ్చ కాంగ్రెస్’ ఎక్కువగా నడుస్తోందని విమర్శించారు. అర్హతలపై కాకుండా ఇతర కారణాలతో పదవులు, టికెట్లు ఇస్తున్నారంటూ వ్యాఖ్యానించారు.

**‘కౌంటర్ ఇస్తే అన్నీ బయటపెడతా’**

తాను చేసిన వ్యాఖ్యలకు ఎవరైనా కౌంటర్ ఇస్తే పరకాల ప్రెస్‌క్లబ్‌లో కూర్చొని అన్ని విషయాలను బయటపెడతానని సుస్మిత హెచ్చరించారు. తన వద్ద ఉన్న విషయాలను ఆధారాలతో వెల్లడిస్తానని అన్నారు.అలాగే కొందరికి ముఖ్య సలహాదారు వంటి కీలక పదవులు ఇవ్వడాన్ని ప్రశ్నిస్తూ.. ప్రభుత్వానికి వారు ఇచ్చిన సలహాలు ఏమిటో ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. భూవ్యవహారాలపై కూడా ఆమె పలు ఆరోపణలు చేశారు. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి స్వతంత్రంగా ధృవీకరించిన ఆధారాలు వెల్లడికాలేదు. సుస్మిత వ్యాఖ్యల నేపథ్యంలో పరకాల కాంగ్రెస్‌లో అంతర్గత రాజకీయాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి.

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

## మారుతున్న సవాళ్లకు అనుగుణంగా పోలీసుల పునర్వ్యవస్థీకరణ:

**డీజీపీ సివి ఆనంద్**

**మన దునియా,హైదరాబాద్: ఆగస్టు19**



మారుతున్న నేర స్వభావం, ప్రజా భద్రతకు ఎదురవుతున్న కొత్త సవాళ్లకు అనుగుణంగా తెలంగాణ పోలీస్ శాఖలో మానవ వనరుల పునర్వ్యవస్థీకరణ చేపట్టినట్లు డీజీపీ సి.వి. ఆనంద్ తెలిపారు. ఒకప్పుడు వామపక్ష తీవ్రవాదం, ఉగ్రవాదం ప్రధాన సవాళ్లుగా ఉండగా.. ప్రస్తుతం డ్రగ్స్, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ బెట్టింగ్, ట్రాఫిక్ నిర్వహణ వంటివి పోలీసులకు కత్తిమీద సాములా మారాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే గ్రేహౌండ్స్, ఆక్టోపస్, ఎస్ఐబీ వంటి ప్రత్యేక విభాగాల నుంచి 513 మంది సిబ్బందిని వివిధ విభాగాలకు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం తెలంగాణ పోలీస్ అకాడమీలో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు.

**ట్రాఫిక్, రోడ్డు భద్రతకు అదనపు బలం..**

ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. గత ఏడాది రోడ్డు ప్రమాదాల్లో సుమారు 8 వేల మంది ప్రాణాలు కోల్పోవడం ఆందోళన కలిగించే అంశమని, అందుకే బదిలీ అయిన వారిలో అత్యధికంగా 224 మందిని ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, రోడ్డు భద్రత విభాగానికి కేటాయించినట్లు తెలిపారు. అలాగే ఆహార కల్తీ, డ్రగ్స్ కంట్రోల్ విభాగానికి 80 మందిని, విజిలెన్స్‌కు 79 మందిని, ఏసీబీ, సీఐడీ, సైబర్ సెక్యూరిటీ బ్యూరోలకు చొప్పున 25 మందిని కేటాయించారు. వీరిలో ఐదుగురు ఇన్‌స్పెక్టర్లు, 22 మంది ఎస్ఐలు, 14 మంది ఏఎస్ఐలతో పాటు హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లు ఉన్నారు. వీరిని విద్యార్హతలు, అనుభవం ఆధారంగా వ్యక్తిగత ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేసినట్లు వెల్లడించారు.

## బెట్టింగ్ యాప్స్ కేసు: ఈడీ ముందుకు హీరోయిన్ నిధి అగర్వాల్

ప్రముఖ సినీ నటి నిధి అగర్వాల్ బుధవారం హైదరాబాద్‌లోని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు హాజరయ్యారు. నిషేధిత బెట్టింగ్ యాప్‌ల ప్రచారానికి (ప్రమోషన్‌కు) సంబంధించిన కేసులో అధికారులు ఆమెను ప్రశ్నిస్తున్నారు. ఈడీ జారీ చేసిన సమన్ల మేరకు, నిధి అగర్వాల్ ఈరోజు ఉదయం హైదరాబాద్‌లోని ఈడీ ప్రాంతీయ కార్యాలయానికి చేరుకున్నారు.బెట్టింగ్ యాప్‌ల ప్రచారానికి సంబంధించి హవాలా మార్గాల్లో ద్వారా ఆమె నగదు లావాదేవీలు జరిపారన్న ఆరోపణలపై ఈడీ దర్యాప్తు చేపట్టింది. ఈ యాప్‌ల ప్రమోషన్ ద్వారా ఆమె అందుకున్న పారితోషికం, కమీషన్ల వివరాలపై అధికారులు ప్రధానంగా ఆరా తీస్తున్నారు. ఈ వ్యవహారంలో ఇప్పటికే పలువురు సినీ ప్రముఖులను ఈడీ విచారించిన సంగతి తెలిసిందే. గతంలో ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండ, రానా దగ్గుబాటి, మంచు లక్ష్మి వంటి నటీనటులను అధికారులు ప్రశ్నించారు. తాజాగా ఈ జాబితాలో నిధి అగర్వాల్ కూడా చేరారు. ప్రస్తుతం అధికారులు ఆమె నుంచి వాంగ్మూలాన్ని నమోదు చేస్తున్నారు.



# సాయంత్రం ఆకలి వేస్తే బరువు పెరగకుండా తినగల 7 ఆరోగ్యకరమైన స్నాక్స్

సాయంత్రం 4--6 గంటల సమయంలో చాలామందికి ఆకలి లేదా ఏదైనా తినాలనే కోరిక పెరుగుతుంది. ముఖ్యంగా ఉదయం, మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత రాత్రి భోజనానికి మధ్య ఎక్కువ సమయం ఉండటం వల్ల టీ, బిస్కెట్లు, సమోసాలు, పకోడీలు, చిప్స్ వంటి అధిక కేలరీల ఆహారాల వైపు మనసు వెళ్తుంది. ఇలాంటి సమయంలో ఆకలిని పూర్తిగా అణచివేయడం కంటే, సరైన ఆహారాన్ని పరిమిత మోతాదులో తీసుకోవడం మంచిది.బరువు తగ్గాలనుకునే వారు సాయంత్రం స్నాక్ ఎంచుకునేటప్పుడు ప్రోటీన్, ఫైబర్ ఎక్కువగా ఉండే మరియు అధిక చక్కెర, నూనె, ఉప్పు లేని ఆహారాలకు ప్రాధాన్యం ఇవ్వాలి. అలాంటి ఆహారం కడుపు నిండిన భావనను ఎక్కువసేపు కలిగించి, రాత్రి భోజనంలో అతిగా తినకుండా సహాయపడుతుంది.

**1. వేయించిన శనగలు**

వేయించిన శనగల్లో ప్రోటీన్, ఫైబర్ మంచి మొత్తంలో ఉంటాయి. అందువల్ల కొద్దిగా తిన్నా కడుపు నిండిన భావన కలుగుతుంది. సాయంత్రం ఆకలి వేసినప్పుడు నూనెలో వేయించిన స్నాక్స్‌కు బదులుగా వేయించిన శనగలను ఎంచుకోవచ్చు.అయితే ఎక్కువగా తినడం వల్ల కేలరీలు పెరుగుతాయి కాబట్టి చిన్న మోతాదులో తీసుకోవడం మంచిది. ఉప్పు ఎక్కువగా కలిపిన శనగలను తరచుగా తినకండి.

**2. గ్రీక్ యోగర్ట్‌తో పండ్లు**

చక్కెర కలపని, తక్కువ కొవ్వు ఉన్న గ్రీక్ యోగర్ట్‌లో ప్రోటీన్ ఉంటుంది. దీనికి కొద్దిగా పండ్ల ముక్కలు కలిపితే రుచిగా ఉండటమే కాకుండా పోషక విలువ కూడా పెరుగుతుంది.అరటి, ఆపిల్, జామ, బెర్రీలు వంటి పండ్లను పరిమితంగా కలుపుకోవచ్చు. అయితే మార్కెట్‌లో లభించే ఫ్లేవర్డ్ లేదా చక్కెర కలిపిన యోగర్ట్‌లను బరువు తగ్గే సమయంలో జాగ్రత్తగా ఎంచుకోవాలి.

**3. మొలకల సలాడ్**

పెసలు, శనగలు వంటి మొలకలను కీరదోస, టమాటా, ఉల్లిపాయ, కొత్తిమీర, కొద్దిగా నిమ్మరసం కలిపి సలాడ్‌గా తీసుకోవచ్చు.మొలకల్లో ప్రోటీన్, ఫైబర్ ఉండటం వల్ల ఆకలి నియంత్రణకు సహాయపడుతుంది. కూరగాయలు కలపడం వల్ల సలాడ్ పరిమాణం పెరిగినా కేలరీలు ఎక్కువగా పెరగవు.అయితే గ్యాస్ లేదా జీర్ణ సమస్యలు ఉన్నవారు ముడి మొలకలను ఎక్కువగా తీసుకోకుండా, కొద్దిగా ఆవిరి మీద ఉడికించి తీసుకోవడం మంచిది.

**4. మఖానా**

మఖానాను తక్కువ నూనె లేదా కొద్దిగా నెయ్యితో వేయించి తేలికగా మసాలా వేసుకుని తినవచ్చు. చిప్స్, మిక్చర్ వంటి క్రంచీ స్నాక్స్‌కు ఇది ఒక మంచి ప్రత్యామ్నాయం.అయితే మఖానా పూర్తిగా కేలరీలు లేని ఆహారం కాదు. నెయ్యి, వెన్న లేదా ఎక్కువ నూనె కలిపితే కేలరీలు గణనీయంగా పెరుగుతాయి. కాబట్టి తక్కువ కొవ్వుతో తయారు చేసి పరిమిత పరిమాణంలో తీసుకోవాలి.

**5. హమ్మస్‌తో కూరగాయల ముక్కలు**

కీరదోస, క్యారెట్, క్యాప్సికమ్ వంటి కూరగాయలను ముక్కలుగా కోసుకుని కొద్దిగా హమ్మస్‌తో తీసుకోవచ్చు. కూరగాయలు ఫైబర్, నీటిని అందిస్తే హమ్మస్ కొంత ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులను అందిస్తుంది.సాయంత్రం ఎక్కువగా నమలాలనిపించే వారికి ఇది మంచి ఎంపిక. అయితే హమ్మస్‌లో కూడా కేలరీలు ఉంటాయి కాబట్టి చిన్న పరిమాణంలో తీసుకోవాలి.

**6. ఓట్స్ లేదా మల్టీగ్రెయిన్ బిస్కెట్లు**

టీతో బిస్కెట్లు తినే అలవాటు ఉంటే సాధారణ క్రీమ్ బిస్కెట్లు, స్వీట్లు లేదా వేయించిన పదార్థాల కంటే తక్కువ చక్కెర, ఎక్కువ ఫైబర్ ఉన్న ఎంపికలను చూడవచ్చు.అయితే "మల్టీగ్రెయిన్" లేదా "ఓట్స్" అని పేరు ఉన్న ప్రతి బిస్కెట్ బరువు తగ్గడానికి అనుకూలం అని భావించకూడదు. ప్యాకెట్‌పై చక్కెర, మొత్తం కేలరీలు, సంతృప్త కొవ్వు, ఫైబర్ వంటి వివరాలను చూడటం ముఖ్యం.టీ లేదా కాఫీలో చక్కెరను తగ్గించడం కూడా ముఖ్యమే.



**7. పండ్లు--నట్స్ మిశ్రమం**

బాదం, వాల్‌నట్ వంటి నట్స్‌లో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్ మరియు ఇతర పోషకాలు ఉంటాయి. పండ్లతో కలిపి తీసుకుంటే సంతృప్తికరమైన స్నాక్‌గా ఉంటుంది.అయితే నట్స్ ఆరోగ్యకరమైనవే అయినప్పటికీ కేలరీలు ఎక్కువగా ఉంటాయి. అందువల్ల ఒక పెద్ద గిన్నె నిండా కాకుండా చిన్న మోతాదులో తీసుకోవాలి. కిస్మిస్ వంటి ఎండుద్రాక్షలో సహజ చక్కెర ఎక్కువగా ఉండటం వల్ల వాటినీ పరిమితంగా తీసుకోవడం మంచిది.సాయంత్రం స్నాక్ ఎంచుకునేటప్పుడు గుర్తుంచుకోవాల్సిన విషయాలు

బరువు తగ్గడానికి ఒక ప్రత్యేకమైన "మ్యాజిక్ స్నాక్" అంటూ ఏదీ లేదు. రోజంతా తీసుకునే మొత్తం కేలరీలు, ఆహార నాణ్యత, శారీరక చలనం మరియు నిద్ర కూడా ముఖ్యమే.ప్రోటీన్ ం ఫైబర్ ఉన్న స్నాక్ సాధారణంగా ఎక్కువసేపు కడుపు నిండిన భావన ఇవ్వడానికి సహాయపడుతుంది. స్నాక్ పేరుతో సమోసా, పకోడీ, చిప్స్, స్వీట్లు, బేకరీ పదార్థాలు, చక్కెర పానీయాలు తీసుకుంటే బరువు తగ్గడం కష్టమవుతుంది. అలాగే సాయంత్రం ఆకలి వేసిందని తప్పనిసరిగా పెద్ద స్నాక్ తినాల్సిన అవసరం లేదు. మధ్యాహ్న భోజనం బాగా చేసి ఉంటే ఒక పండు లేదా కొద్దిగా శనగలు/నట్స్ సరిపోవచ్చు.

ఒక ముఖ్యమైన విషయం


బరువు తగ్గాలని ప్రయత్నించే వారు "ఆరోగ్యకరమైన ఆహారం" అని చెప్పబడినదాన్ని కూడా పరిమితి లేకుండా తినకూడదు. నట్స్, మఖానా, హమ్మస్, యోగర్ట్ వంటి ఆరోగ్యకరమైన పదార్థాల్లో కూడా కేలరీలు ఉంటాయి. పరిమాణ నియంత్రణ చాలా ముఖ్యం.మధుమేహం ఉన్నవారు పండ్లు, కిస్మిస్, అరటి వంటి కార్బోహైడ్రేట్ ఉన్న పదార్థాలను పరిమితంగా తీసుకోవడం, వ్యక్తిగత రక్తంలో చక్కెర నియంత్రణకు అనుగుణంగా ఆహారాన్ని ఎంచుకోవడం మంచిది. చికిత్సలో ఉన్నవారు తమ డాక్టర్ లేదా డైటీషియన్ సూచనలను ప్రాధాన్యంగా పాటించాలి.సారాంశంగా చెప్పాలంటే---సాయంత్రం ఆకలి వచ్చినప్పుడు ఆకలిని బలవంతంగా అణచడం కంటే, సరైన మోతాదులో ప్రోటీన్, ఫైబర్, పోషకాలు ఉన్న స్నాక్ తీసుకోవడం ఆరోగ్యకరమైన అలవాటు. చిన్న మార్పులు ప్రతిరోజూ పాటిస్తే బరువు నియంత్రణతో పాటు ఆరోగ్యకరమైన జీవనశైలిని కొనసాగించడం సులభమవుతుంది.

# ఆ వ్యక్తితో ప్రేమలో ఉన్నప్పుడు తీవ్ర క్షోభకు గురయ్యాను: అనుపమ పరమేశ్వరన్

**స్త్రీలకు వచ్చే పీరియడ్స్ ప్రక్రియను కూడా చులకనగా చూసేవాడన్న అనుపమ**

**ఆ చేదు అనుభవాల వల్ల తనకు పిల్లలే వద్దనే నిర్ణయానికి వచ్చానన్న అనుపమ**

నటి అనుపమ పరమేశ్వరన్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన పర్సనల్ లైఫ్‌కి సంబంధించిన అత్యంత చేదు అనుభవాలను బయటపెడుతూ చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం నెటిజన్లు, అభిమానుల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. గతంలో తాను ఒక వ్యక్తితో రెండేళ్ల పాటు ప్రేమలో ఉన్న సమయంలో తీవ్రమైన మానసిక క్షోభకు గురయ్యానని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి నెలా స్త్రీలకు సహజంగా జరిగే పీరియడ్స్ ప్రక్రియను కూడా అతడు చాలా చులకనగా చూసేవాడని, అతని తప్పులను ప్రశ్నిస్తే "నీకు పీరియడ్స్ సమయమా? మూడ్ స్వింగ్స్ వల్లే ఇలా మాట్లాడుతున్నావు" అంటూ హేళన చేసేవాడని చెప్పారు. ఆ వ్యాఖ్యల వల్ల తన ఉనికిపై తనకే అసహ్యం వేసేదని, నటిగా సమాజంలో ధైర్యంగా నిలబడే తనకు ఆ సమయంలో తీవ్రమైన డిప్రెషన్ ఎదురైందని తెలిపారు. ఈ విషపూరితమైన బంధం వల్ల తన జీవిత ఆలోచనలే మారిపోయాయని ఆమె పేర్కొన్నారు. చిన్నప్పటి నుంచి తనకు 11 మంది పిల్లలు ఉండాలని కోరిక ఉండేదని, కానీ ఆ వ్యక్తి వల్ల కలిగిన చేదు అనుభవాల తర్వాత భవిష్యత్తులో అసలు పిల్లలే వద్దనే నిర్ణయానికి వచ్చానని వెల్లడించారు. ప్రస్తుతం ఆ మానసిక క్షోభ నుంచి బయటపడి కెరీర్‌పై దృష్టి పెడుతున్నట్లు అనుపమ తెలిపిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com